సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌ను ప్రారంభించిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : పట్టణంలో గల కొత్తూరు వార్డు నందు "స్టాప్ డయేరియా" క్యాంపెయిన్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అంగన్వాడి సెంటర్ నందు ప్రారంభించినారు. ఈ కార్యక్రమము జూలై ఒకటో తేదీ నుంచి ఆగస్టు 31 వరకు జరుగుతుందని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పిల్లలకు డయేరియా లక్షణాలు ఉన్న పిల్లలను గుర్తించి వైద్యం అందిస్తారని, కుటుంబంలోనివారికి డయేరియాపైఅవగాహనకల్పిస్తారని ,పిల్లలతల్లిదండ్రులు వీటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పిల్లలకు డయేరియా లక్షణాలు ఉంటే ఓఆర్ఎస్ ప్యాకెట్లు,జింక్ టాబ్లెట్లు 14రోజులువరకుఅందిస్తారనిదీనిద్వారాఅతిసారవ్యాధి నియంత్రణలోనికి వస్తుందని తెలిపారు. సబ్ డివిజనల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.ప్రశాంతి మాట్లాడుతూ చేతులుపరిశుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన, సురక్షితమైన నీటిని త్రాగడం వలన డయేరియా రాకుండా నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జి.శ్రీదేవి, డాక్టర్ హరీష్, డాక్టర్ హేమ సుధీర్, జి.కమల్ శేషు, డివిజనల్ సూపర్వైజర్, కౌన్సిల్ సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దలు, ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మి, సూపర్వైజర్ నాగమణి, ఎం.దుర్గా, అంగన్వాడి టీచర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలో

ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో : ప్రతి ఇంటికీ త్రాగునీరు, అర్హులైన వారందరికీ పింఛన్ల కల్పన,పర్యావరణ హానిలేని పరిశ్రమల అభివృద్ధితో పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద, నిస్సహాయవర్గాల ప్రజలకు సామాజిక భద్రత కల్పిస్తూ గణనీయంగా పెంచి అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ జిల్లా స్థాయి కార్యక్రమాన్ని సోమవారం ఉదయం గొల్లప్రోలులోని సత్యకృష్ణ కన్వెన్షన్ హాలులో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయిరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అడవులు, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రారంభించి, లబ్దిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లాలో 2,79,319 మంది లబ్దిదారులకు మొత్తం 188 కోట్ల 39 లక్షల 60 వేల మొత్తాన్ని 17 కేటగిరిల పింఛన్లుగా అందిస్తూ చెక్కును ఆయన పంపిణీ చేసారు. గత ఏప్రియల్ నెల నుండి పించన్ మొత్తాలను పెంచుతూ జూలై 1వ తేదీ నుండి అమలు చేస్తున్న ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పథకం క్రింద, పెన్షన్ మొత్తాలను 3వేల నుండి 4 వేలకు పెంచుతూ 2,36,479 మందికి, 3వేల నుండి 6 వేలకు పెంచుతూ 35,632 మందికి, 5వేల నుండి 10 వేలకు పెంచుతూ 123 మందికి, 5 వేల నుండి 15 వేలకు పెంచుతూ 304 మందికి అందజేశారు. అలాగే పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని 40,765 మంది పింఛనుదారులకు27కోట్ల 35 లక్షల మొత్తాన్ని ఉపముఖ్యమంత్రి పంపిణీ చేశారు. అనంతరం ఆయన పింఛనుదారులతో లబ్దిదారులతో ముచ్చటించారు. పార్టీల కతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ ప్రభుత్వం పారదర్శకంగా పింఛన్లు అందిస్తుందని తెలియజేశారు.

జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మాట్లాడూతూ ఎటువంటి ఆలంబనలేని ప్రజలకు అండగా నిలుస్తున్న ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల వంటి మంచి కార్యక్రమం అమలులో పాల్గొనడం తనకు ఎంతో సంతోషం, సంతృప్తి నిస్తోందన్నారు. అర్హుల ఎంపిక విధానంలో 6 అంచెల పరిశీలన జరుగుతోందని, అయితే సాంకేతిక కారణాల వల్ల కొన్ని సందర్భాల్లో నిజమైన అర్హులు పింఛన్లు పొందలేకపోతున్నారన్నారు.అర్హులైన వారందరికి సంక్షేమాలు కల్పించేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి వారం విడిచి వారం, ప్రతి సోమవారం తాను స్వయంగాపిఠాపురంలోగ్రీవెన్స్‌సెల్ నిర్వహిస్తామని తెలియజేశారు. ఒకటవ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులు ఇంటికి వచ్చి లబ్దిదారులందరికీ పింఛన్లు పంపిణీ చేస్తారని, ఆరోజు లబ్దిదారులు ఇంటి వద్ద

అందుబాటులో ఉండి తీసుకోవాలని ఆయన కోరారు.అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నెల 1వ తేదీ నుండి ఆగష్టు 31 వరకూ నిర్వహిస్తున్న జాతీయ అతిసార నివారణ 2024 కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యపరచేందుకు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ ప్రచరించిన పోస్టర్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు.వర్షాకాలంలో ఎదురౌతున్న అతిసార వ్యాధిని నివారించేందుకు ప్రజలందరు ఆరోగ్య, పారిశుద్య జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

అన్ని గ్రామీణ, పట్టణ ఆవాసాల్లో త్రాగునీటి శుద్ధి, పరిసరాల పారిశుద్య చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి,జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.సతీష్ కుమార్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరావు(నానాజీ), మాజీ శాసనసభ్యులు ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, జనసేన పార్టి నియోజకవర్గ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్, బిజెపి పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి బుర్రా కృష్ణంరాజు, డిఆర్డిఓ పిడికె.శ్రీరమణి,డియంహెచ్ఓ జె.నరశింహ నాయక్, కాకినాడ ఆర్డిఓ ఇట్ల కిషోర్,డిఎల్డిఓపి.నారాయణమూర్తి,వివిధశాఖల ఆధికారులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పెంపుపై
పింఛనుదారుల మనోగతం వారి మాటల్లోనే..
దివ్యాంగులకు చరిత్రలో గుర్తుండిపోయే రోజు..
– మేడిశెట్టి నాగమణి (దివ్యాంగురాలు), గొల్లప్రోలు గ్రామం.

'నేను పుట్టుక నుంచి దివ్యాంగురాలను. ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ గారు నిర్వహించిన జనవాణి కార్యక్రమంలోను ఇతర సందర్భాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి దివ్యాంగులు పడుతున్న ఇబ్బందులు, పింఛన్ల పెంపు వంటి సమస్యలపై వివరించడం జరిగింది, దివ్యాంగుల కోసం మంద కృష్ణ చేసిన పోరాటం, పవన్ కళ్యాణ్ గారు, చంద్రబాబు నాయుడు గారు దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు ఈరోజు మూడు వేలు ఉన్న దివ్యాంగుల పింఛన్లను ఆరు వేలకు, మంచానికి, వీల్ చైర్ కి పరిమితం అయినవారికి ఐదు వేలు నుంచి 15 వేలుకు పెంచినందుకు చాలా సంతోషంగా వుంది. ఈరోజు దివ్యాంగులకు చరిత్రలో గుర్తుండిపోతుంది సార్. రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులమంతాకూటమిప్రభుత్వానికిసదారుణపడి ఉంటాము.' దివ్యాంగులకు నాలుగు శాతం ఉన్న రిజర్వేషన్‌లో ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా ఆమె ఉపముఖ్యమంత్రిని కోరారు.

వితంతువులను ఆదుకున్నారు..
– కొత్తపల్లి మంగాతయారు, యూ.కొత్తపల్లి మండలం, గోర్స గ్రామం.

'నా భర్త 2010లో చనిపోయారు. అప్పుడు 200 వందల పింఛను ఇచ్చేవారు. కుటుంబాన్ని పోషించుకోవడమే చాలా కష్టంగా వుండేది. చంద్రబాబు నాయుడు గారు రెండు వందల ఫించన్ ను వెయ్యి, తదుపరి రెండు వేలకు పెంచారు. ఇప్పుడు మరలా నాలుగు వేలకు పెంచి, ఎన్నికల్లో అన్న మాట ప్రకారం గడిచిన మూడు నెలల సొమ్ముతోపాటు జూలై నెల పింఛను సొమ్ము కలిపి ఒకేసారి ఏడు వేలు రూపాయలు ఇచ్చి నా కుటుంబాన్ని ఆదుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.'

ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేస్తాం

- దోపిడికి గురైన ప్రజా సొమ్మును వెలికి తీస్తాం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

గొల్లప్రోలు,మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు లోని సత్యకృష్ణ ఫంక్షన్ హాలులో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ సభకు పవన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సభలో పవన్ ప్రసంగిస్తూ ప్రజా సమస్యలను పూర్తిగా పరిష్కరించినప్పుడే విజయోత్సవం నిర్వహించి ఎమ్మెల్యేగా ప్రకటించుకుంటానని తెలిపారు. గత ప్రభుత్వం అన్ని ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని వీటిని తిరిగి బలోపేతం చేస్తామని తెలిపారు. దోపిడీకి గురైన ప్రజా సొమ్మును వెలికి తీస్తామని ఇందులో భాగంగానే పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇటీవల కోట్ల రూపాయల విలువైన బియ్యం వెలికి తీసారని తెలిపారు. పంచాయతీరాజ్‌శాఖమంత్రిగాతానుఅకౌంట్లు చూస్తున్నప్పుడు అన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని దీనిని బట్టి ఎన్ని కోట్ల ప్రజాధనం పక్కదోవ పట్టిందో అర్థమవుతుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని గ్రామాలకు త్రాగునీరు అందించవలసిన కనీస బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీటి పథకాలకు నిధులు అందిస్తోందని కేంద్ర పథకాలకు కనీసం మ్యాచింగ్ గ్రాంట్ కూడా కట్టలేని దుస్థితిలో గత ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఋషికొండలో 600 కోట్ల రూపాయల వ్యయంతో వైసీపీ ప్రభుత్వం విలాసవంతమైన ప్యాలస్ నిర్మించిందని ఈ నిధులతోఒకజిల్లానుఅభివృద్ధి చేయవచ్చునని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని అన్నిప్రాంతాలకుతాగునీరు అందించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. భారతీయ సమాజంలో వికలాంగులు నిర్లక్ష్యం చేయబడ్డారని వీరికి 15 వేల రూపాయల పెన్షన్ ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు ఇవ్వడం కుదరదని వైసీపీ నేతలు అన్నారని, యిప్పుడు ప్రభుత్వ ఉద్యోగులతో లబ్ధిదారులు అందరికీ పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో పార్టీలకుఅతీతంగాఅర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పిఠాపురంలో వారానికి ఒక్కసారి గ్రీవెన్స్ నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ ప్రకటించడంపై పవన్ కృతజ్ఞతలు తెలిపారు.

మోడల్ నియోజకవర్గంగా పిఠాపురం..

పిఠాపురాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్ది తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. తానుగెలుపొందినతర్వాతనియోజకవర్గం రావడం ఇదే మొదటిసారి అని కూడా ఊరేగింపుల ద్వారా కృతజ్ఞతలు తెలపడం ఇష్టం లేదని ఇప్పుడు పెన్షన్లు పంపిణీ చేయడం ద్వారా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని చెప్పారు. నియోజకవర్గంలో కాలుష్య రహితమైన పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, విద్యార్థులు ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా యువత భవిష్యత్తుకు పునాదులు వేస్తానని చెప్పారు. తక్కువ మాట్లాడి ఎక్కువ అభివృద్ధి చేయడమే తన నైజం అని నియోజకవర్గంలో త్రాగునీరు సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రెండు తరాలను అభివృద్ధి చేయడానికే తాను రాజకీయాలలోకి వచ్చానని తెలిపారు. చంద్రబాబు వంటి అనుభవం ఉన్న నాయకుల వల్లే రాష్ట్రం, దేశం అభివృద్ధిచెందుతాయనిఅభిప్రాయపడ్డారు. అనంతరం లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసారు.అంతకుముందుదివ్యాంగులు, పెన్షన్ దారులతో మాట్లాడివారిఅభిప్రాయంతెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్, ఎస్పీ సతీష్ కుమార్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌మర్రెడ్డి శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, బిజెపి నాయకుడు కృష్ణంరాజు, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

క్రిమినల్ చట్టాలకు కొత్త రూపం

- నూతన చట్టాలు లాభమా.. నష్టమా... ?
- అమలులోకి వచ్చిన కొత్త నేర చట్టాలు
- ఇండియన్ పీనల్ కోడ్ - భారత న్యాయ సంహిత
- కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ - భారతీయ నాగరిక సురక్ష
- ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ - భారతీయ సాక్ష్య ఆదానీయం

కాకినాడ,మేజర్‌న్యూస్ : న్యాయవ్యవస్థలోసంస్కరణలుచేపట్టి, మార్పులు చేయాలన్న సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నేరాలను నిరోధించడానికి ఉద్దేశించిన మూడు నేర న్యాయ చట్టాలను జులై ఒకటో తేది నుంచి అమలులోకి తీసుకువచ్చింది. నూతన చట్టాలుసామాన్య ప్రజలకు లాభమా..నష్టమాఅనేకోణంలోన్యాయనిపుణులుచర్చలు జరుపుతున్నారు. నేర, న్యాయవ్యవస్థ మీద, నూతన చట్టాల వలన పడే ఒత్తిడి మీద అంచనాలు లేకపోవడం, నూతన చట్టాలు అమలు చేయటం వలన ఏ విధమైన సామాజిక పరిణామాలకు దారితీస్తుందో చూడాల్సిన అవసరం ఉందని పలువురు న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటివరకు న్యాయ వ్యవస్థలో ఉన్న ఐపిసి ఇండియన్ పీనల్ కోడ్‌ను. భారతీయ న్యాయ సంహితగా, సి.ఆర్.పి.సి. కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్‌ను భారతీయ నాగరిక సురక్షగా, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌ను భారతీయ సాక్ష్య ఆదానీయంగా మార్పులు చేస్తూ పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. దీనిపై గత కొంత కాలంగా ప్రభుత్వం చర్చలు జరిపింది. ప్రధానంగా ఇండియన్ అనే పదాన్ని తొలగించి దాని స్థానంలో భారతీయ అనే పదాన్ని వినియోగించం జరిగింది. భారత ప్రభుత్వం న్యాయవ్యవస్థలో నూతనంగా ప్రవేశపెట్టిన మూడు చట్టాలు జులై ఒకటో తేదీ నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి. ఈ నూతన చట్టాలపై పలువురు న్యాయనిపుణులు విభిన్న కోణాలలో దేశవ్యాప్తంగా చర్చలు జరుపుతున్నారు.

ఈ చట్టాలు ప్రస్తుతం ఉన్న చట్టాలకు 95శాతం నకలుగా న్యాయ కోవిదులు అభివర్ణిస్తున్నారు. నేరశిక్ష సంహిత కొత్తగా 20 రకాల నేరాలను సృష్టించడం జరిగిందని, 33 రకాల నేరాలకు జైలు శిక్షలను పెంచిందని, 23 రకాల నేరాలకు కనిష్ట శిక్షనుఖరారుచేసిందని నిపుణులుపేర్కొంటున్నారు. న్యాయ వ్యవస్థకు ఈ చట్టాల విషయంలో ఉండే విచక్షణాధికారాన్ని, నేర శిక్ష సంహిత తొలగించిందనే అభిప్రాయాన్ని కొందరు న్యాయవాదులు వ్యక్తం చేస్తున్నారు. నేరాలకు సామాజిక, ఆర్థిక మూలాలు ఉంటాయని గుర్తింపు వల్ల న్యాయ స్థానాలకు ఈ అధికారాలు ఇవ్వబడ్డాయని, ఈచట్టం కొన్ని చిన్న నేరాలకు సామాజిక సేవ లాంటి శిక్షలను ప్రతిపాదిం చినంత మాత్రాన దానికి ఉన్న కఠిన స్వభావం మరుగున పడిపోదని అంటున్నారు.

ఎఫ్ఐఆర్ నమోదుపై...నూతన చట్టాలు పరిశోధన, విషయంలో బాధితుల ఫిర్యాదు మేరకు మొదట ఎఫ్ఎస్ఐఆర్ నమోదు కావాలనేది గత చట్టాలు చెబుతున్నాయి. నేరసురక్ష సంహితలో ప్రాథమిక పరిశీలన తర్వాత మాత్రమేఎఫ్ఐఆర్ నమోదు చేయాలని నిర్దేశించినట్లు తెలుస్తుంది. ఇది సగటు పౌరుడుఆర్టికల్21,ఆర్టికల్ 226కు విరుద్ధమని కొందరు న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు. పోలీసు వ్యవస్థకు అవకాశాలు ఎక్కువ ఇస్తున్నట్లుగా భావిస్తున్నారు. దీనిపై అధికార దుర్వినియోగం జరుగుతుందని అనుమానిస్తున్నారు.

కేసుల పేరుమీద హక్కుల అణిచివేత జరుగుతుందని, ఇప్పుడుఉపచట్టంలోని అనేక సెక్షన్లు నేరన్యాయ సన్నిధిలో చేర్చారని, దీనిపై లోతైన చర్చ జరగాలని న్యాయవాదులు పేర్కొంటున్నారు. న్యాయవ్యవస్థలో చట్టబద్ధ పాలన పట్ల, రాజ్యాంగ స్ఫూర్తి పట్ల విశ్వాసం ఉన్నవారు ఆచరణలో,ఈ చట్టాల పురోగతివాస్తవపరిస్థితులు సామాన్యులకు,కక్షిదారులకు ఉపయోగపడేలా మలుచుకోవలసిన అవసరం ఉంది. దేశంలో ఏడాదికి సుమారు 60 లక్షల మందిని నిందితులను పోలీసులు నిర్బంధిస్తారు. అందులో 10 లక్షల మందికి న్యాయస్థానాలు శిక్షలు విధిస్తాయి. 10 లక్షల మందిని నిర్దోషులుగా విడుదల చేస్తారు. వీరిలో చాలామంది 2నుంచి3నెలలు జైలులో మగ్గిన తర్వాతే నిర్దోషులుగా బయటపడతారు.

మిగిలిన 40 లక్షలు కేసులలో నిందితులు ఒక ఏడాది నుండి 20 ఏళ్లు వరకు తమ ఆర్థిక, సామాజిక స్తోమతను బట్టి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఉంటారు. ఇలాంటి పరిస్థితి నుండి సామాన్య ప్రజానీకానికి తక్షణ న్యాయం జరగటానికి నూతన చట్టాలు దోహదపడతాయని కొందరు న్యాయనిపుణులు భావిస్తున్నారు.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం

గొల్లప్రోలు,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం, చేబ్రోలు హైవే రోడ్డు పక్కన ఉన్న క్యాంపు ఆఫీసుకు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి ఎస్.భరణి, ఇతర అధికారులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సాదర స్వాగతం పలికారు.

మెర్లపాలెం సచివాలయంలో చంద్రబాబు, పవన్ చిత్రపటాలు ఏర్పాటు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మెర్లపాలెం సచివాలయంలో సోమవారం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలను ఏర్పాటు చేసారు. గ్రామ సర్పంచ్ మెర్ల రాము ఆధ్వర్యంలో గ్రామస్తులు ఊరేగింపుగా సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలను తీసుకుని వచ్చి సచివాలయంలో ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పింఛన్లు పంపిణీ కార్యక్రమంలోఎమ్మెల్యే బండారు సత్యనందరావు పాల్గొన్నారు. టీడీపీ, జెనసేన, బీజేపీ నాయకులు బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, తమనంపూడి రామకృష్ణ, మెర్ వీరబాబు, గోప ప్రకాష్, జి రామకృష్ణ, వై.పెద్దకాపు, మెర్ల లక్ష్మిపతి, ఎం. నాగరాజు, ఆకుల శివ, వై.ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - ఎమ్మెల్యే బండారు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం ఆత్రేయపురం వైద్య ఆరోగ్య కేంద్రంలో డయేరియా మాసోత్సవాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల్లో ఓఆర్ఎస్ మరియు జింక్ కార్నర్లు ఏర్పాటు చేయలని అన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు జరిగే డయేరియా మాసోత్సవాలలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు, సర్పంచ్ గడ్డం సుధా, వైద్యాధికారులు పి.సౌమ్య హైమ శ్రీ, సిహెచ్ఓ అరుణ్ కుమారి, సూపర్వైజర్స్ సూర్య నారాయణ, విజయభాను, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

- 3వ సంతకంతోనే అవ్వా తాతలు,దివ్యంగులకు కోట్లాది రూపాయల పంపిణీ

- పింఛను ప్రవేశపెట్టిన ఘనత టీడిపిదే...

నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : ఫించను ప్రవేశపెట్టిన ఘనత, ప్రస్తుతం 4వేల రూపాయలు పెంచిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానికే చెందుతుందని, నియోజకవర్గ పరిధిలో 34వేల 313 మంది పింఛన్లదారులకు పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛనులు అందజేయడం సంతోషకరంగా ఉందని కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని కాకినాడ రూరల్, కరప మండలంలోని పలు గ్రామాల్లో పిల్లి దంపతులు పార్టీ శ్రేణులతో కలిసి పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛనుదారులకు పింఛను అందజేసి శాలువాతో సత్కరించి వారికి స్వీట్లు, పండ్లు పంచిపెట్టి వారితో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి దంపతులు మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక భద్రతా పించన్లను ప్రవేశపెట్టింది తెలుగుదేశం ప్రభుత్వమేనని, పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలని, పేదవాడు సైతం ఆత్మాభిమానంతో జీవించాలని 76 సంవత్సరాల స్వాతంత్ర భారతావనిలో తొలుత ఎన్టీఆర్ హయాంలో నెలకు రూ.35చొప్పున ప్రవేశ పెట్టి ప్రారంభించిన ఘనత అన్న ఎన్టీఆర్ అయితే తరువాత కాలంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే దానిని రూ.75కు పెంచారన్నారు. పేద ప్రజలకు కిలో 2 రూపాయిలకు బియ్యం ఇవ్వాలనే నిర్ణయం నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలో అని గుర్తు చేశారు.. దేశాన్ని పరిపాలించిన ఏ రాజకీయ పార్టీలకు పేదవారిని ఆదుకోవాలన్న ఆలోచన సైతం రాలేదని అది కేవలం తెలుగుదేశం పార్టీలో నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబులకు మాత్రమే దక్కుతుందన్నారు. 2004 ఎన్నికల ప్రచారంలో పెన్షన్లను రూ.200 చేస్తామని హామీ ఇచ్చిన వైఎస్ఆర్ అధికారంలోకి రాగానే.. రూ.25మాత్రమే పెంచారని గుర్తు చేశారు. ఒకేదఫా చేస్తామని చెప్పలేదని దబాయిస్తూ.. ఏడాదికి రూ.25చొప్పున అంటూ నాడు వైఎస్ మోసం చేశారన్నారు. 2014 జూన్ 8న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే పెన్షన్లను రూ.1,000కి పెంచారని తరువాత రూ.1,000 నుంచి రూ.2వేలు చేశారన్నారు. అంటే ఐదేళ్లలో 10రెట్లు పెంచి పెన్షన్ల పంపిణీలో రికార్డు సృష్టించిన ఘనత చంద్రబాబు దన్నారు. ఆ దఫాలో ఏకంగా రూ.1800 పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీకే సొంతమన్నారు. 50ఏళ్లు పైబడిన మత్స్యకారులకు, చేనేతలకు రూ.1000 పెన్షన్ ఇచ్చామని టీడీపీ అధికారంలోకి వచ్చిన 2014 నాటికి 39,27,521 పెన్షన్లు ఉండగా.. 2019 మార్చి నాటికి 54.25 లక్షలకు పెంచమన్నారు. పెన్షన్లను రూ.3000లకు పెంచుతానని ఎన్నికల ప్రచార సమయంలో, వైసీపీ మేనిఫెస్టోలో, పాదయాత్రలో ప్రకటించి అధికారంలోకి వచ్చాక కేవలం రూ.250 మాత్రమే పెంచి చేతులు దులుపుకున్నారని, ఏడాదికి రూ.250 చొప్పున పెంచుకుంటూ పోతామని ప్రమాణ స్వీకారం రోజు ప్రకటించిన జగన్ రెడ్డి.. ముఖ్యమంత్రిగా ఇచ్చిన తొలి మాటపై కూడా మడమ తిప్పారని ఎద్దేవా చేశారు. కానీ ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన మాట ఏనాడూ తప్పలేదని నేడు ఇస్తున్న పింఛన్లు రుజవని అన్నారు. ఎన్నికల ముందు తమ నాయకుడు చంద్రబాబు నాయుడు వృద్ధాప్య, వితంతు పించన్లు పెంచుతామని ఇచ్చిన మాట ప్రకారం నేడు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 65,18,496 మందికి 28 వర్గాలవారికి రూ.4,408 కోట్ల పింఛను మొత్తం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా కాకినాడ రూరల్ మండలంలో 18,337 పింఛనుదారులకు 12కోట్ల 42లక్షల 2వేల రూపాయలు, కరప మండలంలో 11,572 పింఛనదారులకు గాను 7కోట్ల 75లక్షల 97వేల 500 రూపాయలు, కాకినాడ అర్బన్ పరిధిలోని డివిజన్ లలో 4,404 పింఛన్లకు 3కోట్ల 2లక్షల 60వేల 500 రూపాయలు, మొత్తం నియోజకవర్గం గాను 34,313 మంది పింఛనుదారులకు 23కోట్ల 20 లక్షల 60 వేల రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు హామీ మేరకు ఏప్రిల్, మే, జూన్ నెలకు సంబంధించి 3వేల రూపాయలు అలాగే జూలై నెలకు సంబంధించి 4 వేల రూపాయలు మొత్తంగా 7 వేల రూపాయలు అందిస్తున్నామని తెలిపారు. వృద్ధాప్య, వితంతు, చేనేత, మత్స్యకార, కల్లుగీత, ఒంటరి మహిళ, సంప్రదాయ చెప్పులు కుట్టేవారు, ట్రాన్స్‌జెండర్స్, డప్పు కళాకారులకు, కళాకారులకు గతంలో 3వేలు ఇచ్చేవారన్నారు. దానికి అదనంగా ఏప్రిల్ నెల నుండి మూడు నెలలకు 3వేలు జూలై నెలలో 4వేల రూపాయలు కలిపి వెరసి 7వేలు అందిస్తున్నామని, దివ్యాంగులకు, కుష్టు వ్యాధిగ్రస్తులకు గతంలో 3వేలు ఇచ్చేవారని దానిని ఈ నెల నుండి 6వేలకు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా దీర్ఘకాల రోగస్తులకు గతంలో 5వేలు ఉంటే నేడు రూ.15వేలకు పెంచడం జరిగిందన్నారు. అదే విధంగా కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ అవసరం పడినవారికి గతంలో 5వేలు ఇవ్వగా కూటమి ప్రభుత్వంలో రూ.10వేలకు పెంచి ఇస్తున్నారని తెలిపారు. వివిధ రకాల పెంక్షన్‌దారులకు సంక్షేమాన్ని అందిస్తున్న ఘనతను కూటమి నాయకులు అందరూ కలిసి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆనంద వాతావరణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.

సేవా కార్యక్రమాల నిర్వహణతో ఉత్తమ క్లబ్‌గా గుర్తింపు తెద్దాం

- రోటరీ పాస్ట్ గవర్నర్ డా. ఎస్.వి.ఎస్.రావు

- శ్యామ్ ఇనిస్టిట్యూట్ సౌజన్యంతో మెగా రక్తదాన శిభిరం

కాకినాడ, మేజర్ న్యూస్ : రోటరీ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ ఏడాది పొడవునా చక్కటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి రోటరీ డిస్ట్రిక్ట్ ఉత్తమ క్లబ్‌గా గుర్తింపు తెచ్చుకోవాలని రోటరీ పాస్ట్ గవర్నర్ డా. ఎస్.వి.ఎస్.రావు ఆకాంక్షించారు.

కాకినాడ విద్యుత్‌నగర్‌లో గల ఐడియల్ ఇంజనీరింగ్ కాలేజ్ రోటరీక్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ ఆధ్వర్యంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ శ్యామ్ ఇనిస్టిట్యూట్ సౌజన్యంతో మెగా రక్తదాన శిభిరం నిర్వహించారు. క్లబ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్. శిష్ట్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు పాల్గొని రక్తదానం చేసారు. అనంతరం విముక్తి కాలనీలో డాల్ఫిన్ వెంకన్న సౌజన్యంతో పూర్ ఫీడింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలోపాస్ట్‌గవర్నర్‌డా. ఎస్.వి.ఎస్.రావు ముఖ్యఅతిథిగా పాల్గొనిపూర్‌ఫీడింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.ఎస్.వి.ఎస్.రావు మాట్లాడుతూ ఏడాది గోల్డెన్ జూబ్లీ నూతన కార్యవర్గంఏడాది పొడవున చక్కటి సేవా కార్యక్రమాలు నిర్వహించిక్లబ్‌కుమంచిగుర్తింపును తీసుకురావా లన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ దామెర శ్రీకాంత్, అసిస్టెంట్ గవర్నర్ ధనసాగర్ ప్రసాద్, సభ్యులు నెక్కంటి శ్రీనివాస్, పాడిశెట్టి సుబ్రహ్మణ్యం, సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాబు వచ్చాడు - భరోసా తెచ్చాడు

- పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ - పాటి చలపతి

ఎటపాక, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అవ్వ తాతల జీవితాలకు ఆసరానిచ్చాయని టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతి అన్నారు. జిల్లావ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఉదయం 6 గంటలకు ప్రారంభం కాగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ మే జూన్ మూడు నెలల బకాయితోపాటు జులై 4000 పెన్షన్ మొత్తం కలిపి 7000 రూపాయలు సోమవారం ఎటపాక గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పాటి చలపతిరావు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఇచ్చిన ప్రకారం ప్రతి పింఛన్‌దారులకు 7000 రూపాయలు అందించడం జరిగింది అని, బాబు అధికారంలోకి వచ్చాడు, భరోసా తెచ్చాడు అని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో పెంచిన పెన్షన్ వేయి రూపాయలు కూడా లబ్ధిదారులకు ఇవ్వడం కోసం నాలుగు దఫాలుగా ఇవ్వడం జరిగిందని, కూటమి ప్రభుత్వంలో 1000 రూపాయలు పెన్షన్‌ను అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి నెలలోనే వెయ్యి రూపాయలు పెంచి భారతదేశ చరిత్రలోనే ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకుల యొక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ పద్మావతి, వార్డ్ మెంబర్ అలవాల వెంకటరావు, సరిహద్దు వెంకన్న, తెలుగు యువత నాయకులు సంపత్, ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్, దాడి ప్రవీణ్, లంక హరీష్, పాలడుగు నవీన్, దాడి రామకృష్ణ, దుద్దుకూరు రాము, కొండిపాటి హరినాథ్‌బాబు, సద్దెనపు సత్యనారాయణ, దాడి ప్రకాష్‌రావు, చెకింగుల పద్మ, దాడి దేవి, దాడి రాజేశ్వరి, సగుర్తి కరుణ, నల్లజాల జయమ్మ, దాడి శ్రీదేవి, దాడి కమలమ్మ, దాడి సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేషనల్ డాక్టర్స్ డే

అంబాజీపేట, మేజర్న్యూస్ : అంబాజీపేటలో ఆర్ఎంపీ, పీఎంపీల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.రఫీ స్వగృహం వద్ద నేషనల్ డాక్టర్స్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల బాబురావు పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అత్యవసర సేవలు అందిస్తున్నామని అన్నారు. సేవాభావంతో చేస్తున్న వైద్యులందరకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా కేకును కట్ చేసి పలువురికి పంచారు. ఎం.లక్ష్మణరావు, డి.నాగేశ్వరరావు, జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేదల తోడుగా 'ఎన్టీఆర్ భరోసా'

- సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు - కాకినాడలో పింఛన్ల పంపిణీకి శ్రీకారం

కాకినాడ, మేజర్ న్యూస్ : పేద ప్రజల జీవితాలకు భరోసా కల్పించాలని లక్ష్యంతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛన్ల సొమ్మును పెంచాలనే నిర్ణయం తీసుకున్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) పేర్కొన్నారు. స్థానిక ఆరో డివిజన్ కొత్త కాకినాడ ప్రాంత సచివాలయ ప్రాంతం నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే వనమాడి సోమవారం శ్రీకారం చుట్టారు. నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి పింఛన్లను పంపిణీ చేశారు. గతంలో ఉండే రూ.3000 పింఛను రూ.నాలుగు వేలకు పెంచడంతోపాటు పెరిగిన పింఛన్ గడచిన మూడు నెలల బకాయి కలిపి రూ.7000 చొప్పున పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే దివ్యాంగుల పింఛన్ రూ.3000 నుంచి రూ.6 వేలకు పెంపుదల చేశామన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయంతో పేద ప్రజలంతా ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని వనమాడి పేర్కొన్నారు. అర్హత కలిగి ఉండి ఎవరికైనా పింఛన్ అందకపోతే అధైర్య పడవద్దని, ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీపై కొంతమంది ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని విమర్శించారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్లను పంపిణీ చేసి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుందని ఎమ్మెల్యే కొండబాబు పేర్కొన్నారు.కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో 30,552 మందికి ఇంటి వద్దకే పింఛన్లను సజావుగా పంపిణీ చేసేలా ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం లోపుగా ఈ ప్రక్రియ చేసేలా సచివాలయ ఉద్యోగులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని కమిషనర్ చెప్పారు. ఎక్కడైనా లబ్ధిదారులు స్థానికంగా అందుబాటులో లేకపోతే మరుసటి రోజు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేద ప్రజల్లో మనోధైర్యం భరోసా కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం పింఛన్లను పెంపుదల చేసిఒకటో తేదీ ఉదయాన్నే ఇంటి వద్దకే పంపిణీ చేసేలా ఆదేశాలు ఇచ్చిందని చెప్పారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను పెంచి ఇచ్చారంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మిల్లర్లకు ప్రభుత్వం పూర్తి సహకారం

- ఎమ్మెల్యే చినరాజప్ప

- మిల్లర్స్ జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణ ప్రమాణ స్వీకారం

కాకినాడ, మేజర్ న్యూస్ : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైస్ మిల్లర్లు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అటువంటి ఇబ్బందులు తమ టీడీపీ ప్రభుత్వంలో ఉండవని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. రైతులకు మిల్లర్లకు ప్రభుత్వం వారిధిగా ఉంటూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. సోమవారం కాకినాడలోని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నున్న రామకృష్ణ బాధ్యతల స్వీకారం సందర్భంగా సభను ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా హాజరైన చినరాజప్ప మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం మిల్లర్ల వ్యవస్థను నాశనం చేసిందన్నారు. ప్రస్తుతం అటువంటివేమీ ఉండకపోగా వారి నిరంతర అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. రైతు బాగు కోసమే టీడీపీ అనేక పథకాలను అందిస్తుందని చెప్పారు. జిల్లాలో ఉన్న పెద్ద స్థాయి మిల్లర్లు అందరూ చిన్న మిల్లర్లను ఆదుకోవాలని అన్నారు. అందుకు తాము కూడా నిరంతరం సహకరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా రాజప్ప దృష్టికి సామర్లకోట మండలంలో రైతులకు మూడున్నర కోట్లు బకాయి ఉందని అది విడుదల చేయించి పెట్టాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నున్న రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో రెండో పంట మధ్యలో ఉందని బొండాలు రకం బస్తా 1500 నుండి 17వందల రూపాయలకు కొనుగోలు చేసేందుకు నిర్ణయించామన్నారు. జిల్లాలో ఉన్న మిల్లర్లందరూ ఆనందంగా ఉండేందుకు తాను ఎల్లవేళలా కృషి చేసి వారి సమస్యలు పరిష్కారిస్తానని రామకృష్ణ పేర్కొన్నారు. అనంతరం రామకృష్ణను పలువురు మిల్లర్లు అభినందించారు. అనంతరం మిల్లర్స్ భవనం ఆవరణలో ఎమ్మెల్యే రాజప్ప, చైర్మన్ రామకృష్ణలు మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా పేకేటి నాగేశ్వరరావు, కొయ్య శ్రీను, కార్యదర్శిగా మొగిలి అప్పారావు, సంయుక్త కార్యదర్శిగా కొత్త బైరవకృష్ణ, కోశాధికారిగా పెద్దిరెడ్డి బాబ్జి, జిల్లా మిల్లర్ల సంఘం మాజీ అధ్యక్షుడు అంబటి రామకృష్ణారెడ్డి, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

పండుగలా పింఛన్లు పంపిణీ - పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : టీడీపీ, జనసేన, బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సోమవారం ఫించన్లు పంపిణీ కార్యక్రమం కొత్తపేట నియోజకవర్గంలో పండుగ వాతావరణంలా సాగింది. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముందుగా వాడపాలెంలో పించన్లు పంపిణీ ప్రారంభించారు. అనంతరం రావులపాలెం, ఆత్రేయపురం మండలాలోని పలు గ్రామాల్లో పించన్లు వంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 43 వేల మంది లబ్ధిదారులకు 29 కోట్ల రూపాయలు ఫించన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉమ్మడి పార్టీలు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఇంటింటికి పెన్షన్ పంపిణీ కార్యక్రమం నియోజకవర్గంలో కొనసాగుతుందన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రధాని మోడీ సారధ్యంలో జనరంజక పాలన అందిస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆత్రేయపురం లో జరిగిన పించన్లు పంపిణీ మండల టీడీపీ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు గబ్బర్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, కె.వి. సత్యనారాయణ రెడ్డి, బండారు సంజీవ్, తమనంపూడి రామకృష్ణారెడ్డి, ముల్లపూడి భాస్కరరావు, కాయల జగన్నాథం, చిలువూరి సతీష్ రాజు, మండల జనసేన ఉపాధ్యక్షులు బండారు బాబి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చింతూరు మండల కేంద్రంలో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కంపెనీ కార్యక్రమం

చింతూరు, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండల కేంద్రంలో సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారంగా ఏప్రిల్ నెల నుండి పెంచిన బకాయి మరియు జూలై నెల 4000 రూపాయల పెన్షన్ మొత్తం కలిపి 7000 రూపాయలు పెన్షన్ ఇవ్వడంతో పెన్షనర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆనంద సమయంలో పెన్షనర్లు కూటమి అధినేతల చిత్రపటాలకు పాలభిషేకం చేయడం జరిగింది. పాలాభిషేకం కార్యక్రమం చింతూరు మండలంలోని ప్రతి పంచాయతీ వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు జనసేన పార్టీ శ్రేణులు, భారతీయ జనతా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా కూటమి నాయకులైన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇలా చిన్నారెడ్డి, భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చిట్టి బాబు, జనసేన పార్టీ అధ్యక్షులు మడివి రాజు మరియు తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి శీలం తమ్మయ్య, పొదిలి రామారావు, అనిగి చంద్రయ్య, చదియన్ చిట్టిబాబు, మల్లెల వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ఓబులేని నరసింహారావు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గడ్డం సురేష్ చౌదరి, తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఓబులేని రామారావు, ఎస్టి అధ్యక్షులు గుర్రం చిన్న ముత్తయ్య, బూత్ ఇన్చార్జిలు సాయం రవి, శ్యామల వినోద్ కుమార్, పసుపులేటి సల్మాన్ రాజు, ముత్యాల శ్రీరామ్, మూర్తి రెడ్డి, రవ్వ సునీత, సవలం రమేష్, రాజు, రవ్వ జోగయ్య, మడకం వెంకయ్య, పోడియం రామశెట్టి, కుంజ బాలకృష్ణ, పి.సంధులయ్య, ప్రసంగి, వీక సన్నాసిరావు, సత్యనారాయణ, కట్టా శంకర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

ఘనంగా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమం

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండల పరిధిలోని ఏడుగురాళ్లపల్లి గ్రామ పంచాయితీలో ఎన్డిఏ కార్యాకర్తలు ఘనంగా ఎన్టీఆర్ భరోసారా సామాజిక కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలో మిగిలి ఉన్న నగదుతో కలిపి జూలై నెలలో 4000పెన్షన్ కలిపి మొత్తం 7000 రూపాయలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెంచిన పెన్షన్ నగదును నాలుగు దఫాలుగా పెంచారని టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మొదటి నెలలో ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల సీనియర్ నాయకులు తుర్రం తమ్మయ్య, సవలం గంగరాజు, వార్డ్ మెంబర్ సున్నం జోగయ్య, మడకం వెంకయ్య, మడకం రాజు, జనసేన పార్టీ నాయకులు బాబి, శివ, పవన్, సర్పంచ్, వైస్ ఏంపిపి, వార్డ్ మెంబర్లు, సచివాలయ సిబ్బంది మరియు పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా 'డాక్టర్స్ డే'

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో డాక్టర్స్ డే కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.లక్ష్మి కేక్ కట్ చేసారు. హాస్పిటల్‌లో స్టాఫ్ నర్సస్, హెడ్ సిస్టర్స్, శానిటేషన్, ఆరోగ్యశ్రీ, ల్యాబ్ టెక్నీషియన్స్, కౌన్సిలర్స్, ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్, ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి హాస్పిటల్ డాక్టర్స్ అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి స్టాఫ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ హాస్పిటల్‌లో పనిచేస్తున్న ప్రతి ఒక్క స్టాఫ్, టెక్నికల్, నాన్ టెక్నికల్ సిబ్బంది తోటి డాక్టర్స్ అందరూ కలిసి అంకితభావంతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు.

సహజకవి వెంకట్‌కు సన్మానం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : గత నెల 30వ తేదీన సూర్యాపేట సాయిబాలాజీ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో జరిగిన జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో స్థానిక సహజ కవి పొలమూరి వెంకట్‌ను ఘనంగా సత్కరించారు. కవి సమ్మేళనంలో వెంకట్ తన ప్రతిభతో అందరిని ఆకట్టుకుని అందరి మన్ననలు పొందాడు. ప్రముఖ కవులు, రచయితలు, కళాకారుల సమక్షంలో కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ప్రముఖ తెలంగాణ కవి డాక్టర్ కాళేశ్వరం తదితరులు వెంకట్ ను సన్మానించారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం. చిట్టే లలిత తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో వాడవాడలా సందడిగా 'పింఛన్ల' పంపిణీ

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ఏజెన్సీ గ్రామాల్లో సోమవారం పెంచిన పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సందడిగా సాగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీషా దేవి ఆదేశాలు మేరకు రంపచోడవరం పంచాయతీ పరిధిలోని పెన్షన్ దారులకు సచివాలయాల సిబ్బంది పింఛన్లు ఇవ్వడం జరిగింది. రంపచోడవరం టి.డి.పి మాజీ ప్రెసిడెంట్ అడబాల బాపిరాజు, టీడీపీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి పాటోజు సురేష్, సిద్ద వెంకన్నదొర, దిడ్డి జనార్దనరావు ఎస్ కె ఇబ్రహీం, కంభం కొండబాబు, సాధల సత్యవతి, జనసేన నాయకులు పాపోలు శ్రీను, కుర్ల రాజశేఖర్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడ్డతీగల మండలంలో :ఎన్టిఆర్ భరోసా పింఛన్ల నేరుగా ఇంటికే డబ్బులు పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇచ్చే కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే ఎం.శిరీష దేవి భర్త, తెలుగు యువత అధ్యక్షులు విజయ భాస్కర్ ఉదయం 6 గంటల నుంచి పాల్గొన్నారు. టిడిపి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టబడి ఉంటుందని చిత్తశుద్ధితో చెప్పిన ప్రకారం పెంచిన పింఛన్లు పంపిణీ జరుగుతోందని తెలిపారు. రానున్న ఐదేళ్లలో బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడంలో టీడీపీ ముందుంటుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెన్షన్లు భారీగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ ను ప్రగతిశీల రాష్ట్రంగా చేసుకోవడానికి అన్ని విధాలుగా కృషి చేస్తామని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మొదటి సంతకం మెగా డీఎస్సీ మీద పెట్టారని త్వరలో రాష్ట్రానికి పరిశ్రమలు తెప్పించి ఉపాధి అవకాశాలు కూటమి నాయకులు పెంచుతారని మాజీ ఎమ్మెల్యేలు అన్నారు. గత ప్రభుత్వం భూమి ఎక్కువ ఉందనో, ఎన్నో సాకులు చెప్పి పెన్షన్లు తీసేసారని ఇప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అవన్నీ పునరుద్దారణ చేస్తారని అర్హులైనవారు పెన్షన్లకు అప్లై చేసుకోవాలని వారు సూచించారు. అడ్డతీగల మండలం రాజుంపాలెం , పాపంపేట, అడ్డతీగల, వేటమామిడి గ్రామాల్లో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. జడ్డంగి గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన , బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేలు ఆధ్వర్యంలో...పెన్షన్ల కార్యక్రమంలో రంపచోడవరం మాజీ ఎమ్మెల్యేలు వంతల రాజేశ్వరి, సీతంశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చేతకాని పాలన లాగా ఇచ్చిన మాట తప్పి, విడతల వారీగా పెంచటం కాకుండా, ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ఇవ్వటమే కాక, ఇచ్చిన హామీ ప్రకారం గత మూడు నెలల నుంచి పెంచిన పెన్షన్‌తో కలిపి రూ.7 వేలు పంపిణీ చేస్తామన్నారు. రంపచోడవరం మండలం, బి.వెలమల కోట, బీరంపల్లి గ్రామాలలో మాజీ ముఖ్యమంత్రి అన్న తారక రామా రావు విగ్రహానికి, అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలభిషేకం చేయడం జరిగింది. అనంతరం నేరుగా పెన్షన్‌దారులకు పెన్షన్లు అందజేశారు. పెన్షన్లను ప్రారంభించిన ఘనత దివంగత నేత నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు.

నందమూరి తారక రామారావు ఆరోజు 75 రూపాయలకే పెన్షన్ ప్రారంభించినా, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు రు.4000 ఇస్తున్నారని గుర్తు చేశారు. పింఛన్లు తీసుకుని అవ్వ,తాతల కళ్ళల్లో ఆనందం పండగ వాతావరణాన్ని గుర్తుకు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పూల మందేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కారం శేషాయమ్మ, సర్పంచ్ వంతల అచ్చియమ్మ, యూనిట్ ఇంచార్జి బుడ్డిగా రాజేంద్ర వరప్రసాద్,సర్పంచ్ సోడే నూకరాజు దొర,మచ్చ అబ్బులు,కారం వెంకటేశ్వర్లు,బూత్ ఇన్చార్జి శివ,కనుతూరి దుర్గాదేవి, రాయుడు శ్రీను,కలమల సత్తిబాబు,సుల్లం వీరబాబు,సారాపు నరసన్న దొర,సున్నం రాజన్న దొర,కానెం పెద బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా అడ్డతీగల మండలం గొండోలు పంచాయితీ రాజుంపాలెం గ్రామంలో గత 5 సంవత్సరాలుగా స్థానిక ప్రజలు పడుతున్న పలు సమస్యలను ఎమ్మెల్యే శిరీష దేవి, భర్త తెలుగు యువత అధ్యక్షులు విజయ బాస్కర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా సర్పంచ్ ఇంటి ప్రక్కన ఉన్న స్కూల్ భవనం సమీపంలో డ్రైనేజీ పై నాడు నేడుకు సంబంధించిన భవనం నిర్మాణం అడ్డుగా నిర్మించడంతో వర్షం నీరు క్రిందకు పోకుండా ఇళ్ల మధ్య ఉండిపోతుందని స్థానిక ప్రజలు తెలిపారు. వర్ష కాలంలో వర్షం నీరు ఇంట్లోకి చేరడంతో విబ్బంది పడుతున్న ఇళ్లను ఎమ్మెల్యే శిరీష దేవి, భర్త తెలుగు యువత అధ్యక్షులు విజయ బాస్కర్ పరిశీలించి, సమస్య పరిష్కారానికి వారి సొంత డబ్బులతో పరిష్కారం చూపేందుకు అక్కడ నుంచే ఫోనులో జెసిబి వారితో మాట్లాడి నీరు బయటకు పోవడానికి వెంటనే ప్రత్యామ్నాయం చేయాలని వారు సూచించారు. పనులు దగ్గరుండి పూర్తి చేయాలని పలువురుకి బాధ్యతలు అప్పగించారు.గంగవరం మండలంలో..ఎన్టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇచ్చే కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే ఎం.శిరీష దేవి భర్త, తెలుగు యువత అధ్యక్షులు విజయ భాస్కర్ పాల్గొన్నారు. అనంతరం స్థానిక బాలికల వసతి గృహాన్నీ సందర్శించారు. ఎమ్మెల్యే శిరీష దేవి హాస్టల్ లోని మెనూ ప్రకారం పోషకాలు అందుతుంది లేనిది అడిగి తెలుసుకున్నారు. వర్ష కాలం నేపథ్యంలో చుట్టుపక్కల పరిస్థితులను పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు బోధన ఏవిధంగా బోధిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇదే నేపథ్యంలో విద్యార్థులకు భోజనాలు చేసేందుకు డైనింగ్ హాల్ లేదని తెలపడంతో, ప్రస్తుత పాత డైనింగ్ హాల్ పరిస్థితిని పరిశీలించారు. ఉపాధ్యాయులు పలు మౌలిక సదుపాయాల కల్పించాలని ఎమ్మెల్యేని విన్నవించు కున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీనా ప్రియాంక ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ కార్యక్రమం

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణం రెండవ వార్డు స్టిల్ వెల్ పేటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు, వితంతు వులకు 7000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు చొప్పున వేకువజామున 5 గంటల నుండి రెండవ వార్డ్ పింఛన్ లబ్ధిదారులకు కౌన్సిలర్ మీనా ప్రియాంక అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మీనా ప్రియాంక మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మమైన పింఛన్ పెంపు ఆనందదాయకమని అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం చిరునవ్వులు వికసించాయని...వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పిల్లలు విడిచిపెట్టినప్పటికీ చంద్రన్న పింఛన్ భరోసా కల్పిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, తెదేపా నాయకులు గాలింకి చిట్టిబాబు, రెండవ వార్డు జనసేన నాయకులు మందపల్లి రాజు, శ్రీను, మీనా కుమార్, సురేష్, రాజు తదితర తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

అధ్యక్షరాలు పదవికి న్యాయం చేస్తా

- కాకినాడ రూరల్ ఇంచార్జి ఎంపిపిగా బందిలి విరీష బాధ్యతలు స్వీకరణ
- హాజరైన వైస్సార్సీపీ సర్పంచులు, ఎంపీటీసీలు

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ రూరల్ మండల పరిషత్ అధ్యక్షరాలు పదవికి న్యాయం చేస్తానని నూతనంగా ఎంపిపిగా బాధ్యతలు స్వీకరించిన తిమ్మాపురం1 ఎంపిటిసి బందిలి విరీష తెలిపారు. ఇప్పటివరకు ఎంపీపీగా కొనసాగిన గోపిశెట్టి పద్మజ బాబ్జి రాజీనామా గత నెల 29వ తేదీన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఏ.శ్రీరామచంద్రమూర్తి ఆమోదించడంతో ఎంపిపి పదవికి ఖాళీ ఏర్పడింది. ఎంపిపి ఎన్నిక జరిగే వరకు వైస్ ఎంపిపి గా ఉన్న బందిలి విరీషను కొనసాగాలని ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఎంపిడిఓ, ఇతర అధికారులు ఆమెకు సహకరించాలని సూచించారు. దీనితో సోమవారం ఎంపిపి కార్యక్రమంలో విరీష బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విరీష మాట్లాడుతూ... తనకు ఎంపిపిగా పదవి బాధ్యతలు అప్పగించడంతో అందరికి కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు, తోటి ఎంపీటీసీలు సహకారంతో మండలంలోని సమస్యలపై పోరాడతానన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన మాజీ మంత్రి కురసాల కన్నబాబుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి నురుకుర్తి రామకృష్ణ (కిట్టు), తిమ్మాపురం సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ, వైసీపీ నాయకులు పుల్ల కోటేశ్వరరావు, గీసాల శ్రీనివాసరావు, గుబ్బల విజయ్, గుండు బిల్లీ శ్రీను చంద్ర,మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీ, సర్పంచులు పాల్గొన్నారు.

'ఆదిత్య'లో ఘనంగా నేషనల్ డాక్టర్స్ డే

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జూలై 1వ తారీఖు నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డా॥ మాధవిలత చే అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ&పి.జి కళాశాల డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్ నాయుడు మాట్లాడుతూ డా॥ బిధాన్ చంద్రరావ్ జయంతిని పురస్కరించుకుని ఈరోజున జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటామని, 1991 జూలై 1వ తేదీ నుండి జరుపుకుంటున్నామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డా॥ కె.మాధవిలత మాట్లాడుతూ మానసిక, శారీరక ఆరోగ్యం చాలా అవసరమని, పోషకాలు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, ఎల్లప్పుడు పాజిటివ్ థింకింగ్ అవసరమని ఆమె పేర్కొన్నారు.అలాగే పునరుత్పత్తి ప్రక్రియను, సమస్యలను వివరించారు.

మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ వైద్యుడుని కనిపించే దేవుడిగా ప్రజలందరూ పరిగణిస్తారు, దేవుడు జన్మను ఇస్తే వ్యాధుల నుండి కాపాడి పునర్జన్మనిచ్చేవారు వైద్యులు, అటువంటి వారిని అభినందించి, గౌరవించడం మనందరి కర్తవ్యం అని ఆమె తెలిపారు. డా॥ బిధాన్ చంద్రరావ్ పశ్చిమబెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశారు, అలాగే 'భారత రత్న' అవార్డును ఆయన సేవలకు గాను అందుకున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ పి. సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, ఫీలిడ్ ఆఫీసర్ వెంకటేశ్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

బ్రెయిన్ ఫిట్స్ బాలుడికి ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి సుభాష్

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం పట్టణం 4వ వార్డ్ సూర్య నగర్‌లో నివాసం ఉంటున్నా కొమ్మూరి సుహాస్ అనే బాలుడు అనారోగ్యం (బ్రెయిన్ ఫిట్స్) గురించి తెలుసుకుని మంత్రి సుభాష్ తక్షణమే స్పందించి బాలుడు తండ్రి కొమ్మూరి శివ (ఆర్టీసీ బస్ కండక్టర్), బాలుడి తల్లి ఉమాదేవిలకు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో 10 వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. అలాగే ప్రతి నెల కూడా తన వంతు సాయంగా ఆరు వేల రూపాయల నగదును బాధితులకు అందచేస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు.

లయన్స్ ప్రొఫెషనల్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా "జాతీయ వైద్యుల దినోత్సవ" వేడుకలు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ సత్య దంత వైద్యశాలలో లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్ సభ్యులచే ప్రముఖ దంత వైద్యు లైన డా.అడ్డాల సత్యనారాయణను ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్యులు భగవంతునికి మారు రూపాలని, దేవుడు మనకు జన్మని ప్రసాదిస్తే వైద్యులు మనకు పునర్జన్మను ప్రసాదిస్తారని తెలిపారు. రెండున్నర సంవత్సరాలుగా దంతవైద్య రంగంలో పనిచేస్తూ, సమాజసేవలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన డా. అడ్డాల ని సన్మానించుకోవడం ఆనందదాయకమని అన్నారు.

డా. అడ్డాల మాట్లాడుతూ మానవాళికి నిస్వార్థంగా సేవ చేసే వైద్యులకు కృతజ్ఞతలు మరియు ప్రశంసలను తెలియజేయడానికి అవకాశం కల్పిస్తున్నందున జాతీయ వైద్యుల దినోత్సవం భారతదేశంలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉందని, అనారోగ్యాలను గుర్తించడంలో, చికిత్స అందించడంలో మరియు ప్రాణాలను కాపాడడంలో వైద్యులు అందించిన అమూల్యమైన సేవలను ఇది గుర్తుచేస్తుందని, ఆరోగ్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం మరియు ఆరోగ్యకరమైన సమాజాన్ని ప్రోత్సహించడంలో వైద్యుల ప్రయత్నాలను గుర్తించేలా ప్రజలను ప్రోత్సహించడం ఈరోజు లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్ర మంలో లయన్ రవికుమార్, లయన్ షబ్బీర్, లయన్ సుధీర్, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ గ్రీవెన్స్‌లో సమస్యలపై వినతులు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్, ఐటీడిఎ ఏపీవో జనరల్ సి.హెచ్. శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ఈ వారం 57 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. మారేడుమిల్లి మండలం పాములేరు పంచాయతీ పరిధిలో కుట్రవాడ నుండి పాములేరు వరకు, పుల్లంగి నుండి ముచ్చెలవాడ వరకు, మారేడుమిల్లి మండలంలో భద్రాచలం వెళ్లే మెయిన్ రోడ్డు నుండి కొండవాడ వరకు, కుట్రవాడ నుండి ఎలువాడ వరకు తారు రోడ్లు నిర్మించాలని ఏర్పాటు చేయాలని, అలాగే ఎలివాడ నుండి అర్జులోవ వరకు మెటల్ రోడ్డు ఏర్పాటు చేయాలని, కుట్రవాడ సచివాలయ పరిధిలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని పాములేరు సర్పంచ్ సార్ల రమాదేవి, సార్ల మంగిరెడ్డి, కత్తుల సుబ్బిరెడ్డి వినతి పత్రాన్ని సమర్పించారు. రంపచోడవరం మండలం ఇసుకపట్ల గ్రామంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని, త్రాగునీటి కొరకు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని, గిరిజన రైతులకు వివిధ రకాల విత్తనాలు సరఫరా చేయాలని, వాడపల్లి ప్రాథమిక ఆసుపత్రిలో అన్ని వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఏర్పాటు చేయాలని వాడపల్లి పంచాయితీ సర్పంచ్ అన్నిక పండమ్మ, కత్తుల లచ్చిరెడ్డి, కత్తుల మూర్తి రెడ్డి వినతి పత్రాన్ని సమర్పించారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడు ఆశ్రమ పాఠశాలలో ఐదో తరగతి వరకు బాలికలను హాస్టల్లో కొనసాగించాలని, వట్టిగడ్డ స్కూల్ భవనం మరమ్మత్తులు చేయించాలని, రావడికోట గ్రామంలో అంగన్వాడీ కేంద్రం, స్కూలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గుర్తేడు, పాతకోట పంచాయతీలకు సంబంధించిన గిరిజనులు రాకపోకలకు ఒక ఆర్టీసీ బస్సు తిరుగుతుందని ఈ బస్సు సరిపోవటం లేదని, మరొక బస్సు రెండవది ఏర్పాటు చేయాలని గుర్తేడు పంచాయతీ సర్పంచ్ గొర్లె దుష్యాంతుడు దరఖాస్తు సమర్పించారు. తాను ఇంటర్మీడియట్ చదివి ఖాళీగా ఉంటున్నానని గంగవరం మండలం మొల్లేరు గ్రామంలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఖాళీగా ఉందని, ఈ పోస్టుతో తనకు ఉపాధి కల్పించాలని గంగవరం మండలం మొల్లేరు గ్రామానికి చెందిన మిర్తివాడ నిర్మలాదేవి దరఖాస్తు సమర్పించారు. ఏజెన్సీ ప్రాంతంలో అన్ని మండలాల పరిధిలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బందితో కోఆర్డినేషన్ సమావేశాలు ఏర్పాటు చేయాలని వివిధ శాఖల అధికారులను ఆయన ఆదేశించడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ సర్టిఫికెట్లకు సంబంధించిన సమస్యలు, అదేవిధంగా రేషన్ సరఫరాకు సంబంధించిన సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గంలో రూ. 4,600 కోట్లతో 67వేల పింఛన్‌లు

- ఎమ్మెల్యే రాజప్ప

సామర్లకోట, మేజర్ న్యూస్ : పెద్దాపురం నియోజక వర్గంలో సోమవారం "ఎన్టీఆర్ భరోసా" పింఛన్ ల పండగ జోరుగా జరిగింది. పింఛను లబ్ధిదారులు ఒక్క సారిగా రూ. 7వేలు పింఛను సొమ్ము చేతికి అందటంతో వారి ముఖాల్లో ఆనందాలు వెల్లివిరిసాయి. ఈ పింఛన్ ల పంపిణీని నియోజక వర్గంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) లు ప్రారంభించారు. సామర్లకోట మండలం ఉండూరు, అచ్చంపేట, సామర్లకోట పట్టణంలోని 5వ సచివాలయం పరిధిలోని ఉప్పువారి వీధి, పెద్దాపురం పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఈ పింఛను పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే రాజప్ప చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నాయకుడు చంద్రబాబు ఎన్నికల ముందు చేసిన హామీల్లో భాగంగా ఏప్రిల్ నుంచి జూన్ వరకూ గల బకాయిలు వెయ్యి రూపాయలు చొప్పున, జూలై నెల చెల్లించే రూ. 4వేలు పింఛను కలిపి రూ. 7వేలు ఒకేసారి లబ్ధిదారులకు అందిస్తూ ఒక పండగ మాదిరిగా పింఛన్ ల పంపిణీ చేపడుతున్నట్టు చెప్పారు. గత అయిదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వ పాలన వలన పెద్దాపురం నియోజక వర్గం అభివృద్ధి విషయంలో పదేళ్లు వెనక్కి వెళ్లినట్టు చెప్పారు. తాము ఎక్కడ అయితే వదిలిపెట్టామో అక్కడనుంచే అభివృద్ధిని తిరిగి ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే అభివృద్ధి పనులు ప్రారంభించగా రానున్న అయిదేళ్ళల్లో పూర్తి అభివృద్ధి సాధించునున్నట్టు ఎమ్మెల్యే రాజప్ప చెప్పారు. కాగా పెద్దాపురం నియోజకవర్గం లో ప్రస్తుతం పెంచిన పింఛన్లు రూ. 46,000 కోట్లతో 67 వేల మందికి రూ. 7వేలు చొప్పున పింఛన్లు అందిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్ లను ఎమ్మెల్యే అందించారు. ఇంకా మిగిలిన గ్రామాల్లో, సామర్లకోట, పెద్దాపురం పట్టణాల్లో తెదేపా, జనసేన, బిజెపి కూటమి నాయకుల పర్యవేక్షణలో సచివాలయం సిబ్బంది, విఆర్వో లచే లబ్ధిదారులకు పింఛన్ లు పంపిణీ చేశారు. అలాగే సామర్లకోట పట్టణంలో పెంచిన పింఛన్లు పంపిణీ సందర్భంగా తెదేపా నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్ర పటాలకు పాలాభిషేక కార్యక్రమంలబ్ధిదారులతో చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ లు జె రామారావు, పద్మావతి, సామర్లకోట మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి కృష్ణమూర్తి, వైస్ చైర్ పర్సన్ గోకిన సునేత్ర దేవి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, సామర్లకోట పట్టణ అధ్యక్షులు అడబాల కుమార స్వామి, పెద్దాపురం అధ్యక్షులు గ్రంధి సత్యనారాయణ, సామర్లకోట పట్టణ కార్యదర్శి బడుగు శ్రీకాంత్, నాయకులు కంటే జగదీశ్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, వల్లూరి దొర, ముత్యం రాజబాబు, జనసేన నాయకులు సరోజ వాసు, పిట్టా జానకి రామారావు, పెంకే వెంకటలక్ష్మి, అన్ని వార్డులు, గ్రామాలకు చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్ల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే

జగ్గంపేట, మేజర్ న్యూస్ : పెక్షన్నర్ల సంఘం అధ్వర్యంలో సోమవారం ఘనంగా డాక్టర్స్ డే నిర్వహించడమైనదని అధ్యక్షుడు తోలేటి సూర్య నారాయణ తెలిపారు. ఈ సంధ ర్భంగా వారు మాట్లాడుతూ తల్లి జన్మ నిస్తే వైద్యులు పునః జన్మ నిస్తారని అందుచే ప్రముఖ సీనియర్ డాక్టర్ గోలి శ్రీరాములు, డాక్టర్ యం యస్ బాలగంగాధర్, డాక్టర్ బి.వి .వి. ప్రసాద్ ,బిరమేష్ ప్రభుత్వ ఆసుపత్రి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) సూపరింటెండెంట్ డాక్టర్ టి.ప్రణీత్, గైన కాలజిష్టుడాక్టర్ కె.భాగ్య లక్ష్మి, జనరల్ పిజీషి యన్ డాక్టర్ ఎ.సుగంధి, డాక్టర్ వి శ్రావణ సంధ్య, డాక్టర్ యం తేజ మొదలైన వైద్యులం దరిని సన్మానించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

24 గంటలూ అందుబాటులో టోల్‌ఫ్రీ నెంబర్ 1800 4255 990

– సీజనల్ వ్యాధులు, డయేరియా,మంచినీటి సమస్య, మరియు వీధిలైట్లు మొదలగు సమస్యలపై ఫోన్ చెయ్యండి
– ప్రజలకు కమిషనర్ సూచన

కాకినాడ, మేజర్ న్యూస్ : తాగునీటి సంబంధ సమస్యలు, వీధిదీపాలు, పారిశుద్ధ్యం, డయేరియా మొదలగు సీజనల్ వ్యాధుల పరిష్కారానికి నిరంతరాయంగా 24 గంటలూ పనిచేసేలా టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసినట్టు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో ఎదురయ్యే డయేరియా వ్యాధులతోపాటు రోజువారి సమస్యలైన విద్యుత్‌దీపాలు, పారిశుద్ధ్యం, కాల్వల శుభ్రత సహా ఆయా సమస్యలపై నేరుగా టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయవచ్చునని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత విభాగాలు ద్వారా సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు టోల్‌ఫ్రీ నెంబర్ 1800 4255 990కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తీపర్రులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ

– ముఖ్య అతిథిగా మంత్రి దుర్గేష్
– మంత్రి దుర్గేష్, మాజీ ఎమ్మెల్యే శేషారావు చేతుల మీదుగా పెన్షన్ అందజేత

పెరవలి, మేజర్ న్యూస్ : రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా జూలై ఒకటో తేదీ సోమవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మంత్రి దుర్గేష్ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా,ప్రజలు మంచి కోరుకునే ప్రభుత్వంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని,ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ గత మూడు నెలల బకాయిలతో కలిపి మొత్తం రు. 7 వేల రూపాయలులబ్ధిదారులకు అందిస్తున్నామని అన్నారు. తీపర్రు గ్రామంలో మంత్రి దుర్గేష్ మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శాషారావు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి వృద్ధాప్య వితంతు దివ్యాంగులకు ఇతర పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అందరి మద్దతుతో మీకు అండగా ఉండి మీ సంక్షేమం చూసే ప్రజా ప్రభుత్వంఏర్పాటైందన్నారు. ఏ ఆశలు, ఆకాంక్షలతో అయితే మీరు ఓట్లు వేసి గెలిపించారో వాటిని నెరవేర్చడమే తక్షణ, ప్రథమ కర్తవ్యంగా ఎన్డీఏ కూటమి ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. అందులో భాగంగా మ్యానిఫెస్టోలో చెప్పినట్లు పింఛను ఒకేసారి రూ. వెయ్యి రూపాయలు పెంచడంతో పాటు ఇకపై ప్రతినెల రూ. 4వేల రూపాయలు లబ్ధిదారులకు ఇస్తామన్నారు. అలాగే దివ్యాంగులకు గతంలో ఇస్తున్న రు. 3 వేల రూపాయలకు అథనంగా మరో రు. 3 వేల రూపాయల పెంచి ఇక నుంచి రూ.6 వేల రూపాయలను అందిస్తున్నామని చెప్పడానికి నేను చాలా సంతోషిస్తున్నానని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28 వర్గాలకు చెందిన 65,18,496 మంది పింఛన్ లబ్ధిదారులకు నేటి నుంచే పెంచిన పింఛన్లు ఇంటి వద్దనే అందిస్తున్నామని తెలిపారు. కొత్తప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే మీకు మంచి చేసే నిర్ణయాలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు అందులో భాగంగా ఏప్రిల్, మే, జూన్ నెలలకు కూడా ఈ పెంపును వర్తింప చేసి మీకు అందిస్తున్నామని మూడు నెలలకు పెంచిన రూ.3 వేలు, జూలై నెల పింఛన్ రూ.4 వేలు కలిపి మొత్తం రూ.7 వేల రూపాయలు మీ ఇంటికి తెచ్చి అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పింఛన్ల పెంపు వల్ల ప్రభుత్వంపై ఇకపై నెలకు అదనంగా రూ.819 కోట్ల భారం పడుతుందని, అయినప్పటికీ, గడిచిన మూడు నెలలకు పెంచిన పింఛను ఇస్తామన్న హామీని నెరవేర్చేందుకు మరో రూ.1650 కోట్లు అదనంగా ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం ఆలోచించే గ్రేట్ విజనరీ, సుదీర్ఘకాలం సీఎంగా సేవలందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రజా సంక్షేమాన్ని కోరుకునే ప్రియతమ నేత కొణిదల పవన్ కళ్యాణ్ లు ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఏర్పడిన పది రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రూ.4408 కోట్లను పింఛన్ల రూపంలో లబ్ధిదారులకు అందిస్తుందని తెలిపారు. పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల ను పంపిణీ చేస్తున్నామని, ఇకపై మీ ఇంటి వద్దనే నెల నెలఅందిస్తామన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో పెంచిన వెయ్యి రూపాయలతో కలిపి 35817 మంది లబ్ధిదారులైన పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం రు. 7 వేల రూపాయలు చొప్పున రు. 24 కోట్ల 18 లక్షల రూపాయలను ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధులను కలుపుకొని నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ఏర్పడిన పది రోజుల్లోనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం కింద తిపర్రు గ్రామంలోలబ్ధిదారులకు పెన్షన్ అందజేయడం నాఅదృష్టంగా భావిస్తున్నానని మంత్రి దుర్గేష్ అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరమైన అంశాలకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్వేత పత్రాన్ని విడుదల చేస్తు న్నట్లు మంత్రి పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి విజయానికి కృషి చేసిన మీ అందరి ఆదరాభిమానులు మరువలేనివని, మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా మీ వెన్నంటే ఉండి నిడదవోలు నియోజకవర్గంఅభివృద్ధికి, సంక్షేమానికి నిరంతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, సర్పంచ్ కోటిపల్లి శ్రీదేవి , ఎంపీటీసీ ర్యాలీ వెంకటేశ్వరరావు , మండల ప్రత్యేక అధికారి ఎం సునీల్ వినయ్ , ఎంపిడిఓ కె హిమమహేశ్వరి ఎమ్మార్వో డి సుధ పెరవలి మండల తెదేపా అధ్యక్షులు అతికాల కృష్ణమ్మ జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్ జనసేన నాయకులు ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్ ప్రత్తిపాటి వీరభద్ర కుమార్ నందిప శ్రీనివాస చక్రవర్తి బిజెపి నాయకులు పెనమత్స సుబ్రహ్మణ్య వర్మ సత్యనారాయణ తెదేపా నాయకులు వాకలపూడి వీర్రాజు కంటిపూడి సూర్యనారాయణ సింహాద్రి సత్యనారాయణ ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్ నల్లాకుల వెంకటేశ్వం రావు సలాది కృష్ణమూర్తి బొడ్డు రామాంజనేయులు సలాది శ్రీహరి స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం ఆర్డీవో గ్రీవెన్స్‌కి నాలుగు అర్జీలు

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : సోమవారం రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ అధికారి కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ మీకోసం కార్యక్రమమునకు 4 అర్జీలు వచ్చాయని, అందులో రెండు పెన్షన్ మంజూరు చేయవలసినదిగాను, ఒకటి సదరన్ ధృవ పత్రము ఇప్పించవలసినదిగాను, మరొకటి అక్రమముగా వేసిన గడ్డిమేట్లను తొలగించవలసినదిగాను కోరుచూ ధరఖాస్తులు వచ్చాయని ఆర్డీవో సుధా సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖకు పులి సేవలు ఎనలేనివి

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : దేవాదాయశాఖలో మామూలు గుమస్తా స్థాయి నుంచి ప్రారంభించి అసిస్టెంట్ కమిషనర్ వరకు ఎదిగిన పులి నారాయణమూర్తి ఆ శాఖకు అందించిన సేవలు ఎనలేనివి అని ఆ శాఖ డిప్యూటీ కమిషన్ మేడేపల్లి విజయరాజు కొనియాడారు. దేవాదాయశాఖ కాకినాడ జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్, సహాయ కమిషనర్, పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి పులి నారాయణమూర్తి ఈ నెల 30 తేదీన పదవి విరమణ చేశారు. ఈ నేపథ్యంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఆయనకు ఘన సత్కారం చేశారు. ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజు, కృష్ణాజిల్లా మోపిదేవి ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్ చక్రధరరావు, వాడపల్లి దేవస్థానం ఈవో, డిప్యూటీ కమిషనర్ కిషోర్ బాబు, రాజమండ్రి గౌతమీ జీవ కారుణ్య సంఘం అసిస్టెంట్ కమిషనర్ వి.పల్లంరాజు, దేవాదాయశాఖ జూయలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ అల్లు వెంకట దుర్గా భవాని, బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా డీఈవో నాగమల్లేశ్వరరావు, తూర్పుగోదావరి డీఈవో సోమరాజు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. 38 సంవత్సరాలు పైగా దేవాదాయశాఖలో కింది స్థాయి నుంచి అసిస్టెంట్ కమిషనర్ హోదాకు ఎదిగిన నారాయణమూర్తి నీతి నిజాయితీగా వ్యవహరించారని వక్తలు కొనియాడారు. సామర్లకోట భీమేశ్వరస్వామి, కాకినాడ అన్నదాన సమాజం, తొలి తిరుపతి శృంగారవల్లభస్వామి, పెద్దాపురం మహారాణి సత్రం, పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి ఆలయాల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేసారని అభినందించారు. పదవి విరమణ రోజే ఆయన 33వ వివాహ దినోత్సవం కావడంతో పెద్ద ఎత్తున ఆయనను అభినందించారు. డిప్యూటీ కమిషనర్ విజయరాజు ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. దేవాదాయ శాఖలో పనిచేయడం ఒక అదృష్టంగా ఆయన అభివర్ణించారు. నారాయణ మూర్తి, మణి దంపతులకు ఘన సత్కారం నిర్వహించారు. ఈవోలుసిహెచ్‌విజయభాస్కర్ రెడ్డి, వీర్రాజు చౌదరి, బి.వి. చౌదరి, సుబ్రహ్మణ్యం, కేనాగేశ్వరరావు, జి.శివ బాబు, ఎం.మురళి వీరభద్రరావు,జే.సత్యనారాయణ, డి.శ్రీనివాసరావు, యర్రా వెంకటేశ్వరరావు, పి.వి.ఎస్. మూర్తి, వడ్డాది సత్తిబాబు, లక్ష్మణరావు,రిటైర్డ్ ఈవో చీమలకొండ వెంకటరమణమూర్తి తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సంగీత విభావరి నిర్వహించారు.

తెల్లవారు జామునే పింఛన్లు పంపిణీ

– రికార్డు స్థాయిలో పంపిణీ చేసిన కూటమి
– పింఛన్లు పంపిణీలో ఎమ్మెల్యే గిడ్డి

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని పి. గన్నవరం గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఆయన పి. గన్నవరం మండలంలోని పి. గన్నవరం, బెల్లంపూడి గ్రామాలలో లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లబ్ధిదారులకు ఇచ్చే పెన్షన్ ను రూ.3,000 నుండి రూ.4,000 లకు పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా దివ్యాంగులకు కూడా పెన్షన్ ను ప్రభుత్వం పెంచిందన్నారు. అనంతరం మాజీ జడ్పీ చైర్మన్ నామన రాంబాబు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3,000 పెన్షన్ ఇస్తానని చెప్పి ప్రజలను మోసం చేసి సంవత్సరానికి రూ.250 చొప్పున మాత్రమే పెంచారని అన్నారు. కానీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండి రూ.1,000 పెన్షన్ ను పెంచడమే కాకుండా, ఏప్రిల్, మే, జూన్ నెలల పెన్షన్ కూడా అందించిందని అన్నారు. అదేవిధంగా మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షురాలు గనిశెట్టి నాగలక్ష్మి శ్రీనివాస్, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ డొక్కా నాథ్ బాబు, ముంగండ గ్రామంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు స్థానిక ప్రజాప్రతినిధులతో, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు కూడా లబ్ధిదారులకు పెన్షన్లను అందించారు. ఈ కార్యక్రమాలలో మండల తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో త్రిశూలపాణి, పి. గన్నవరం సర్పంచ్ బొండాడ నాగమణి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోకన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ, నాయకులు వాసంశెట్టి కుమార్, సాధనాల శ్రీ వెంకట సత్యనారాయణ, సంసాని పెద్దిరాజు, పెచ్చెట్టి ఈశ్వర్, తాటికాయల శ్రీనివాస్, యడ్ల ఏసు, కర్రి బాబూరావు, పెదపూడి రాము, తదితరులు పాల్గొన్నారు.

19,861 మంది లబ్ధిదారులకు రు.13.58 కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేత

– హుకుంపేట డి బ్లాక్ వద్ద రు.5 లక్షలతో నిర్మించనున్న బోర్‌వెల్‌కు శాసనసభ్యులు శంకుస్థాపన
– ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లబ్ధిదారులకు పెన్షన్ అందించాం
– రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరి

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు పెంచిన పెన్షన్ లబ్ధిదారులకు అందిస్తున్నారని రాజమండ్రి రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు గోరంట్ల చౌదరి పేర్కొన్నారు. సోమవారం రాజమండ్రి రూరల్ నియోజకవర్గం హుకుంపేట డి బ్లాక్ వద్ద ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు స్థానిక ప్రజాప్రతినిధుల అధికారులతో కలిసి లబ్ధిదారులకు ఉదయాన్నే అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే పెన్షన్లు లబ్ధిదారులకు అందజేసే ఘనత ఈ ప్రభుత్వానికి అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వలన 11 లక్షల కోట్ల రూపాయలు అప్పులు ఉన్నప్పటికీ, అనేక కోట్ల రూపాయలు బిల్లులు పెండింగ్లో ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పెంచిన పెన్షన్ లబ్ధిదారులకు అందజేస్తున్నామని శాసనసభ్యులు అన్నారు. గత మూడు నెలల బకాయి రు. 3 వేల రూపాయలతో పాటు జూలై మాసంలో అందించే రు.4000 రూపాయలు కలుపుకొని మొత్తం లబ్ధిదారులకు రు. 7000 రూపాయలు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా దివ్యాంగులకు మూడు వేల రూపాయల నుంచి రు.6000 రూపాయలు పెంచి పెన్షన్ అందిస్తున్నామన్నారు. నడవలేని బయటికి వచ్చే పరిస్థితి లేని వారికి వైద్య ఫంక్షన్‌గా రు. 10 వేల రూపాయలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 16 వేల మంది ఉపాధ్యాయులు పోస్టులు త్వరలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికి శుద్ధిచేసిన గోదావరి జలాలను అందిస్తామన్నారు. అదేవిధంగా అంతర్గత రహదారులు, డ్రైన్స్ అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రజలకు హామీ ఇచ్చారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో 19,861 మంది లబ్ధిదారులకురు. 13.58 కోట్ల రూపాయలను ఎన్టీఆర్ భరోసా పెన్షన్ క్రింద లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు హుకుంపేట డి బ్లాక్ వద్ద 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న బోర్ వెల్ కు శంకుస్థాపన చేశారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి ఎన్. జ్యోతి, ఎంపీడీవో శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీ ప్రకారం పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుదే

– అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

పెదపూడి, మేజర్ న్యూస్ : ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల కళ్ళల్లో ఆనందం నింపిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమం లో భాగంగా పెదపూడి మండలం గొల్లల మామిడాడ లో ఎమ్మెల్యే నల్లమిల్లి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. పెంచిన పింఛను నాలుగు వేలతో పాటు ఏప్రియల్, మే, జూన్ నెలల పింఛను వెయ్యి రూపాయలు చొప్పున మొత్తం 7 వేల రూపాయలను సోమవారం పించనుదారులకు అందజేశారు. అలాగే దివ్యాంగులకు పెంచిన 6 వేలకు రూ. 9 వేలు కలిపి 15 వేలు చొప్పున పంపిణీ చేసారు. తొలుత సీఎం చంద్రబాబు చిత్రపటానికి పింఛన్ దారులతో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి జగన్ పెంచుకుంటూ పోతానని చెప్పి మాటల గారడీ తో పించనుదారులను మోసం చేశారన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం అధికారం లోకి వచ్చిన వెంటనే ఐదు పదకాలపై సంతకాలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారన్నారు. ఇకపై ఇదే తరహాలో ప్రతి నెల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామిని చంద్రబాబు నెరవేరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జుత్తుక సూర్యకుమారి కృష్ణ, మాజీ ఎంపీటీసీ తమలంపూడి శివరామరెడ్డి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆర్ నాగు తదితరులు పాల్గొన్నారు.

అవ్వాతాతల కాళ్లు కడిగి పింఛన్ అందజేసిన ఎమ్మెల్యే శిరీష దేవి

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని లబ్బర్తి గ్రామంలో సోమవారం ఉదయం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అవ్వ తాతల కాళ్లు కడిగి వృద్ధాప్య పింఛన్ అందజేశారు.. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు లబ్బర్తి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి అవ్వ తాతలకు ఎమ్మెల్యే శిరీష దేవి పింఛన్ అందు చేయడం జరిగింది. అనంతరం లబ్బర్తి జడ్డంగి గ్రామాలలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే తో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పింఛన్ లబ్ధిదారులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రతి వార్డుకు వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ అందేలా చూడాలని ఆదేశించారు అన్నారు. ఆయన ఆదేశాల మేరకు కూటమి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి అధికారులతో పాటు పింఛన్ అందజేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం అవ్వ తాతలకు ఐదు సంవత్సరాల పాలనలో సంవత్సరానికి 250 చొప్పున పెంచుతూ ప్రభుత్వం దిగిపోయే సమయానికి 3,000 ఇవ్వడం జరిగిందని చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా సామాన్య పింఛన్ నెలకువెయ్యి పెంచుతానని ఏప్రిల్, మే, జూన్ నెలల 3000 జూలై నెలలో 4000 పింఛన్ తో కలిపి ఈరోజు అవ్వ తాతలకు 7000 ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 250 పెంచి సభలు సమావేశాలు నిర్వహించి హడావిడి చేసిఇచ్చేది ప్రజల సొమ్ము అయిన వైసిపి నాయకులువాళ్ల సొంత సొమ్ము ఇస్తున్నట్లు భావించి వృద్ధులను వికలాంగులను మండుటెండలో కనీసం మంచినీటి సౌకర్యం కల్పించకుండా నాన్న అవస్థలకు గురి చేసేవారన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం ఏ రకమైన హడావుడి చేయకుండా వృద్ధులకు 7000, దివ్యాంగులకు 6000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, పూర్తిస్థాయి వికలాంగులకు నెలకుపదివేలు చొప్పున అందజేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు సక్రమంగా అందేలా కూటమి నాయకులు బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే శిరీష దేవి హామీ ఇచ్చారు. అనంతరం దూసర పాము, రాజవొమ్మంగి గాంధీ సెంటర్, జడ్డంగి గ్రామాలలో అవ్వ తాతలకు పింఛన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, లబ్బర్త్ ఎంపీటీసీ గొల్లపూడి పెద్దిరాజు, జడ్పిటిసి వడుగుల జ్యోతి, తెలుగు యువత అధ్యక్షులు మఠం భాస్కర్,మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, జనసేన మండల అధ్యక్షులు కేబుల్ మూర్తి, బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు,నల్ల సత్తిబాబు, సిహెచ్ అప్పారావు, ఎం మోహన్ కుమార్,వాసంశెట్టి గంగ, ముప్పన సావిత్రి, బారింగ్ అనుదీప్, మాతి రెడ్డి సోమినాయుడు, చెక్క లోవ రాజు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు. ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది విధులు నిర్వహించారు.

ఫించన్ల పంపిణీలో పాల్గొన్న ఎంపిటిసి పచ్చిపాల

– కౌన్సిలర్ యర్రా శ్రీను

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఆధ్వ ర్యంలో సోమ వారం పండుగ వాతావ రణంగా ఫించన్ల పంపిణీ కార్య క్రమం పెద్దాపురం మండలంలో 23 గ్రామ పంచాయతీల పరిధిలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బందిల ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా మండలంలో గోరింటలో గ్రామ ఎంపిటిసి, యువ నాయకులు పచ్చిపాల సతీష్ ఆధ్వర్యంలో ఫించన్ల పంపిణీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా పెద్దాపురంలో 26వ వార్డులో వార్డు కౌన్సిలర్ యర్రా శ్రీను ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఫించన్ల పంపిణీ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ 6లో భాగంగా ఫించన్లు పెంచి అందజేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికే దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంల టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.33.82 లక్షలు
శృంగార వల్లభ స్వామి హుండీ ఆదాయం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామి హుండీల లెక్కింపు కార్యక్రమం సోమవారం దేవదాయ శాఖ అధికారులు అసిస్టెంట్ కమీషనర్ ఆర్.వి.చందన, దేవదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ చల్లా ఉదయబాబునాయుడల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వా ణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ 103 రోజులకు గాను హుండీల

కొత్త చట్టాలను రద్దు చేయాలి

ఆలమూరు, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఆలమూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు డిమాండ్ చేశారు. సోమవారం అధ్యక్షులు జొన్నపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కోర్టు ఎదుట న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై 1 నుంచి అమల్లోకి వస్తున్న కొత్త క్రిమినల్ చట్టం ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే ప్రిలిమినరీ ఎంక్వెరీ చేసేలా నిబంధనలు తెచ్చారని, దీంతో ఈ రూల్ దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం న్యాయకోవిదులు, న్యాయవాదులు, మేధావులు, విద్యావంతులు,ప్రజాసంఘాల ప్రతినిధులు, నిపుణులతో చర్చించకుండానే ఏకపక్ష నిర్ణయాలతో కొత్త చట్టాలు తీసుకురావడం దురదృష్టకరమన్నారు. ఈ చట్టాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని.. తక్షణమే రద్దు చేసి పాత వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా రామకృష్ణ

సామర్లకోట, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఏకగ్రీవ ఎన్నికైన సామర్లకోట మండలం వేట్లపాలెం ఆదిలక్ష్మి ఇండస్ట్రీస్ అధినేత నున్న రామకృష్ణ (రాంబాబు) సోమవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప టిడిపి పట్టణ అధ్యక్షులు అడబాల కుమార స్వామి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, మాజీ భీమేశ్వర ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, నాయకులు నిమ్మకాయల కిరణ్,పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు,సామర్లకోట మండలం మాజీ జడ్పిటిసి గుమ్మళ్ళ రామకృష్ణ, మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు రామకృష్ణను పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి అభినందించారు.

ఎకో, టెంపుల్, హెరిటేజ్ టూరిజంపై ప్రత్యేక శ్రద్ధ : మంత్రి దుర్గేష్

- పుష్కరాలకు ఇప్పటి నుండే రూట్ మ్యాప్
- విజ్ఞేశ్వరం నుండి సిద్ధాంతం వరకు ఏటిగట్టుపై బస్సు రూటు
- హేవ్‌లాక్ బ్రిడ్జిపై త్వరలో నిర్ణయం

పెరవలి, మేజర్ న్యూస్ : తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతగా ఆంధ్రప్రదేశ్‌లో టూరిజాన్ని డెవలప్ చేయాలని నవ్యాంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సహా మంత్రివర్గం మొత్తం నిర్ణయించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు గోదావరి నదికి 2027లో సంవత్సరంలో రాబోయే పుష్కరాల ఏర్పాట్లకుఇప్పటినుండే తగిన రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని దుర్గేష్ అన్నారు. జూలై 1వ తేదీ సోమవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు గ్రామానికి పెన్నన్లు పంపిణీ నిమిత్తం వచ్చిన దుర్గేష్ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ పర్యాటక శాఖలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, హెరిటేజ్ టూరిజం గా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని మన రాష్ట్రానికి ఉన్న తీర ప్రాంతం ఎవరికీ లేదని అదే విధంగా గోదావరి నది పరివాహ పరివాహక ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. కొవ్వూరు రాజమండ్రి మధ్యన గోదావరి నదిపై కల బ్రిడ్జి ప్రస్తుతం టూరిజం శాఖ ఆధీనంలో ఉందని దానిపై పాదచారులు పర్యటించేలా ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో

ఆలోచిస్తున్నామని హేవ్ లాక్ బ్రిడ్జి ప్రక్కన ఉన్న బ్రిడ్జిలంక పై రిసార్ట్స్‌ను నిర్మించే ఆలోచన ఉందని ఆయన అన్నారు. లోగడ పిచ్చుక లంకలో రిసార్ట్స్ నిర్వహిస్తామని గ్రూపు ముందుకు వచ్చిందని గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వారు వెనక్కి వెళ్లిపోయారని ఇప్పుడు ఒబరాయ్ గ్రూప్ తో పాటు అక్కడ రిసార్ట్స్ ను నెలకొల్పే ఉద్దేశంతో ఇతర సంస్థలను కూడా సంప్రదిస్తున్నామన్నారు.విజ్ఞేశ్వరం నుండి సిద్ధాంతం వరకు గోదావరి పక్కనే ఉన్న ఏటిగట్టుపై పుష్కరాల నాటికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆలోచనతో ఉన్నామని దానికి తగ్గ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. పెరవలి మండలంలో గోదావరి తీర ప్రాంతంలో గల కానూరు అగ్రహారం, ఉసులుమర్రు, తీపర్రు, కాకరపర్రు, ముక్కామల, ఉమ్మడి వారిపాలెం, ఖండవల్లి, మల్లేశ్వరం గ్రామాలలో పుష్కరాల రేవులను అభివృద్ధి చేసే ఆలోచన ఉందని త్వరలో వాటిని సందర్శించి తగు ప్రణాళిక రూపొందిస్తామని ఆయన అన్నారు. టూరిజం డెవలప్మెంట్ కోసం క్రూజ్ షిప్పులను పెంచే ఉద్దేశం ఉందని వైజాగ్ ని ఫార్ములా టూరిజం సర్కిల్ గా చేసే ప్రణాళిక కూడా ఉందని అన్నారు. లోగడ కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా చిరంజీవి ఉన్నప్పుడు మన రాష్ట్రానికి అనేక ప్రాజెక్టులు తీసుకువచ్చారని అవి వివిధ దశల్లో ఆగిపోయాయని వాటిపై దృష్టి పెట్టి వాటిని పూర్తి చేయడానికి ప్రయత్నిస్తాను అన్నారు. కడియం నర్సరీలు సందర్శన దేవాలయాల సందర్శన టూరిజం సర్కిల్ లోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళిక ఉందని అన్నారు. అయితే ఈ ప్రణాళికలకు అన్నింటికీ వివిధ శాఖల కోఆర్డినేషన్ కావాలని రహదారి కనెక్టివిటీ బాగున్నప్పుడే ఇవన్నీ ఆచరణ సాధ్యమవుతాయని ఆయన అన్నారు. ఎంతో ముందు చూపు ఉన్న తమ నాయకుడు జనసేన అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో అత్యంత అనుభవజ్ఞుడు నవ్యాంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల సహకారంతో ఇవన్నీ సాధించే విధంగా ప్రయత్నిస్తానని ఆయన అన్నారు. ముందు తమ శాఖలపై పట్టు పెంచుకునే ప్రయత్నం చేస్తున్నానని త్వరలో ఈ ప్రణాళికలు అన్ని అమలు చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

సందడిగా ఫించన్ పంపిణీ కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక 34వ వార్డులో సామాజిక పింఛన్ల పంపిణీ ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సచివాలయం సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఉదయం 6 గంటల నుండే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే, జూన్ మూడు నెలల బకాయితోపాటు జూలై 4000 పెన్షన్ మొత్తం కలిపి 7000 రూపాయలు సోమవారం 34 వ వార్డులో పంపిణీ చేశారు . వచ్చే నెల నుండి 4000 రూపాయల పెన్షన్ అందించడం జరుగుతు ందని లబ్ధిదారులకు వివరించారు. అలాగే దివ్యాంగునికి (పూర్తిగా పెరాలైజ్డ్) పెంచిన పెన్షన్ రూ. 15 వేలు చొప్పున పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు బత్తుల నరేష్ కుమార్, పాలిక గంగా భవాని, కొడాలి కీర్తి, రెహమాన్, స్థానిక తెలుగుదేశం నాయకులు, ఆర్పీలు, కార్యకర్తలు కె.బుజ్జి, సిహెచ్.రంజిత్, ఏ.సత్తిబాబు, బచ్చు కృష్ణ, ఆలీషా, మున్నీ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం రాకతో ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు సంక్షేమ పండుగలు ప్రారంభం

- ఐదు సంవత్సరాల తరువాత పించన్ దారుల కళ్ళల్లో ఆనందం నింపిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది
- ఇంటింటికి ఎన్.టి.ఆర్.భరోసా పించన్ల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, మేజర్ న్యూస్ : ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల కళ్ళల్లో ఆనందం నింపిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఎన్.టి.ఆర్.భరోసా పించన్ల కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలోని జగ్గంపేట గ్రామంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం పలు సచివాలయ కి సంబంధించి ఎస్సీ పేట, మేదర్ల వీధి, మర్రి మొక్క వీధి, శెట్టిబలిజిపేట, పద్మనాభ నగర్, సచివాలయం 2 లో గల ఇంటింటికీ వెళ్లి పింఛన్లను అందజేశారు. పెంచిన పింఛను నాలుగు వేలతో పాటు ఏప్రియల్, మే, జూన్ నెలల పింఛను వెయ్యి రూపాయలు చొప్పున మొత్తం 7 వేల రూపాయలను పించనుదారులకు అందజేశారు. అలాగే దివ్యాంగులకు 6 వేల రూపాయలు చొప్పున పంపిణీ చేసారు. మంచానికి పరిమితమైన వారికి 15000, కిడ్నీ వివిధ వ్యాధులకు సంబంధించిన బాధితులకు 10000 రూపాయలు చొప్పున అందజేశారు. అనంతరం సచివాలయం 2 సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి పెంచుకుంటూ పోతానని చెప్పి మాటల గారడీ తో పించనుదారులను 5 సంవత్సరములు మోసం చేశారన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మాత్రం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు పదకాలపై సంతకాలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారన్నారు. ఇకపై ఇదే తరహాలో ప్రతి నెల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. ఇవే కాకుండా ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ నెరవేరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణి బాబు, కొత్త కొండబాబు, సర్పంచ్ బచ్చల నాగరత్నం, సుధీర్, దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, జగ్గంపేట టౌన్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో ఫించన్ల పంపిణీ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల మందు ప్రజలకిచ్చిన వాగ్దానంలో భాగంగా పెంచిన ఫించన్ సొమ్ముతో పాటు మూడు నెలల బకాయిలు సైతం చెల్లించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకున్నారని, దానిలో భాగంగా రాష్ట్రం అంతటా పండగ వాతావరణం నెలకొందని, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి కార్యక్రమంలో భాగంగా పెద్దాపురం పట్టణంలో సోమవారం ఫించన్ల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని, దానిలో భాగంగానే పెద్దాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. జన సేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ ఫించన్‌ను రూ.3వేల నుండి 4వేలకి ఇవ్వడమే కాకుండా గత మూడు నెలలు బకాయిలను కూడా వెంటనే అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు తదితరులు మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే చినరాజప్ప చేతుల మీదుగా ఫించన్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, జనసేన పట్టణాధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, టిడిపి నాయకులు కొరిపూరి రాజు, కౌన్సిలర్లు యర్రా శ్రీను, తాటికొండ వెంకటలక్ష్మి, కురందాసు గణేష్, రామ్ మనోహర్ లోహియా, బొడ్డు ఉదయ్ శంకర్, అనివిల్లి శాస్త్రీ, అత్తెం వీరభద్రరావు, ఓబిలిశెట్టి గణేష్, కడియం శ్రీను, కొల్లి రాజు, యండమూరి కృపాచందు, పలువురు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో టిడిపి మండలాధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి) ఆధ్వర్యంలో ఫించన్ల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప పాల్గొని ఫించన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంకే శ్రీను, మొయిళ్ళ కృష్ణమూర్తి, కొమ్మిరెడ్డి బుజ్జి, రేలంగి వెంకట్రావు, కూటమి నాయకులు, ఫించనుదారులు, తదితరులు పాల్గొన్నారు.

హ్యాపీనా..! లబ్ధిదారులతో కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా 2,44,302 మందికి రూ.165 కోట్ల 13 లక్షల 29 వేల ఐదు వందలను ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసేందుకు ఉదయం 5 గంటల నుంచే ప్రభుత్వ ఉద్యోగులు ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక 11 వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో 4,092 మంది ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదు అందచేసే కార్యక్రమం సజావుగా ప్రారంభం అయినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ ఇస్తున్న మూడు వేల రూపాయల పెన్షన్ నాలుగు వేలకు పెంచి ఇవ్వడం పట్ల లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా దివ్యాంగులకు చెందిన పెన్షన్ ను 3 వేల నుంచి ఆరు వేలకు పెంచి జూలై నెల నుంచి అందచెస్తూన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం వేడుకగా ఆరంభమైందన్నారు. ఇచ్చిన హామీ అమలు చేయటం జరిగిందని, గతంలోలా కాకుండా విడతల వారీగా కాకుండా ఒకేసారి పెంచిన పెన్షన్ మొత్తం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పెరిగిన పింఛనుతో ఏప్రిల్, మే, జూన్ నెలలకు రూ.3000 కలిపి మొత్తం రూ.7000 ను అందచేయడంతో అన్ని వర్గాల పెన్షన్ దారుల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీల్లో మొదటి కార్యక్రమం చాలా దిగ్విజయంగా జరిగిందని, మిగిలిన హామీలను కూడా చంద్రబాబు నాయుడు నెరవేరుస్తారని అన్నారు. ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి స్వయంగా హాజరై పెన్షన్ పంపిణీ చేసిన సంధర్భంగా భారత దేశ చరిత్ర లో లేదన్నారు. వారే కాకుండా ప్రజా ప్రతినిధులైన మమ్మల్ని కూడా భాగస్వామ్యం చెయ్యడం జరిగిందన్నారు. ప్రత్యక్షంగా ప్రజల ఆనందాన్ని చూడడం ఒక మరుపురాని విషయంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోరే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ రూ.3 వేలు చేస్తామని చెప్పి ఏడాదికి రూ. 250 పెంచిందన్నారు. కానీ తమ ప్రభుత్వం మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.7 వేలు అందచేయడం జరిగిందన్నారు. వచ్చే నెల నుంచి పెన్షన్ దార్లకు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు అందచేయడం జరుగుతుందన్నారు. నగర పరిధిలో సుమారు 25 వేల మందికీ పింఛన్లు పంపిణీ చేస్తున్నాం అని, రానున్న రోజుల్లో అర్హులైన మిగిలిన వారికి కూడా తప్పకుండా పెన్షన్ మంజూరు చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకు ంటామన్నారు. కందుకూరి వీరేలింగం పార్కు వద్దకు చేరుకుని అక్కడ చేపట్టవలసిన అభివృద్ధిపై కమీషనర్‌తో చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె. దినేష్ కుమార్, స్థానిక నాయకులు అత్తి సత్యనారాయణ, వై శ్రీను, యెనుముల రంగబాబు అదనపు కమీషనర్ పీ ఎమ్ సత్యవేణి తదితరులతో కలిసి అర్హులకు పెన్షన్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రెవెన్యూ, నగర పాలక సంస్థ అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

పించన్ పెంపుతో పేదల కళ్ళలో వెలుగు

- మువ్వా శ్రీనివాస్

ఎటపాక, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పింఛన్ల పేదలకు భరోసా కలుగుతుంది అని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం ఎటపాక గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం బొజ్జిగుప్ప గ్రామం ఎటపాక ఎస్సీ కాలనీ మేడువై గ్రామం చిన్నంపేట, రాజుపేట, తుర్రంవారి గుంపు, రాయి గూడెం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఎం.డి. జమాల్ ఖాన్ పాల్గొని పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో హామీ ఇచ్చినవిధంగానే మన ప్రభుత్వం ఏర్పాటు అవ్వగానే వితంతులకు వికలాంగులకు వృద్ధులకు పెన్షన్ మేనిఫెస్టో విడుదల చేసి మూడు నెలలు గడుస్తున్న ఆ మూడు నెలలు కలిపి జూలై ఒకటో తారీకు ఏడు వేల రూపాయలు పంపిణీ చేస్తున్నాము అన్నారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు వృద్ధుల యొక్క బాధలు తెలుసుకొని, వారి యొక్క అవసరాలు ఇల్లు గడవడానికి వారి యొక్క ఆరోగ్య సమస్యలు చూపించుకోవడానికి, వారి బాధలు అర్థం చేసుకొని పింఛన్ పెంపు చేసినందుకు ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ఫోటోకి పాలాభిషేకం చేయడం జరిగింది. చంద్రబాబు నాయుడు సారధ్యంలో తెలుగుదేశం పార్టీలో పని చేయడం మా యొక్క అదృష్టంగా భావిస్తున్నామని అలాగే మన ఏజెన్సీ ప్రాంతాల్లో సమస్యలు మీద కూడా నిరంతరాయంగా కృషి చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ కూడా తూ.చా. తప్పకుండా అమలు చేస్తారని, అలాగే అమరావతి రాజధాని కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తారని, రాష్ట్రంలో పెట్టుబడులు రాబట్టి యువతకు ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జడ్పిటిసి గొడ్డేటి రవికుమార్, మూడే సతీష్ కుమార్ నాయక్, సోయం శుక్రం, కోడె కాంతారావు, ఊకే ముత్తయ్య, తుర్రం సూర్యం, అలవాల ముఖేష్, గోసుల వీర్రాజు, అనుగోజు మురళి, మువ్వ రాము, పాయం బాబురావు, డాడి రమేష్, ఉకే రవి, కనితి సూరిబాబు, సీసం వెంకటేష్, పూణే వెంకటేష్, పసుపులేటి రాంబాబు, రామకృష్ణ, వెంకటకృష్ణ, బంగారం, రామచంద్రుడు, నరసింహారావు, డి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ సభ్యుల వివరాలు కంప్యూటరీకరణ

పెరవలి,మేజర్న్యూస్ : ఖండవల్లి సొసైటీ పరిధిలోని సభ్యులందరూ తమ రికార్డుల వివరాలను తప్పనిసరిగ కంప్యూట రైజేషన్ చేసుకోవాలని ఖండవల్లి సొసైటీ సీఈవో పివి రమణ తెలియజేశారు. జూలై ఒకటో తేదీ సోమవారం ఖండవల్లి సొసైటీ వద్ద ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సొసైటీ పరిధిలోని ఖండవల్లి ముత్యాలవారిపాలెం లంకమాలపల్లి బొక్కవారిపాలెం గ్రామాలకు చెందిన సంఘ సభ్యుల రికార్డులను కంప్యూటరైజేషన్ చేస్తున్నామన్నారు. సంఘంలో సభ్యత్వం తీసుకుని ఇంతవరకు ఏ విధమైన లావాదేవీలు జరపని సభ్యులు గతంలో సభ్యులుగా ఉన్నవారు సంఘంలో సభ్యులుగా కొనసాగా లంటే తమ రికార్డులను వెంటనే కంప్యూటైజేషన్ చేసుకోవాలి అన్నారు. ఆధార్ కార్డు జిరాక్స్, రెండు ఫోటోలు, ఫోన్ నెంబర్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ లు పట్టుకుని వచ్చి ఆఫీస్ పనివేళలో తమ సొసైటీ కార్యాలయంలో తమ సిబ్బందికి అందజేసి ఈ కేవైసీ చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన 80 అర్జీలు

- అర్జీల పరిష్కార స్థాయి పై 24 గంటల్లో నివేదిక అందచేయాలి
- ప్రతికూల వార్తల పై వాస్తవ పరిస్థితిని సమీక్షించి ప్రతి జవాబు ఇవ్వాలి - కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రజల నుంచి వస్తున్న అర్జిల విషయంలో తగిన విచారణ చేపట్టి 24 గంటల్లోగా వాస్తవస్థితి వివరిస్తూ అధికారులు పరిష్కార నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్"కు జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ తదితరులుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వొచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కారం చూపి, నివేదిక అందచేయాలని ఆదేశించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు ద్వారా వొస్తున్న అర్జీలకు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కారం చూపి అందుబాటులో ఉన్న సమాచారం కు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత జిల్లా అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని, ఈ విషయములో ఎటువంటి నిర్లక్ష్యం చేయకూడదని స్పష్టికరించారు. వివిధ మాధ్యమాల్లో వొచ్చే ప్రతికూల వార్తల నేపథ్యంలో వివరణ సహేతుకంగా, స్పష్టత కలిగి ఉండాలని ఆదేశించారు. ఆమేరకు క్షేత్ర స్థాయిలో అవసరం మేరకు పరిశీలన చేసి ఖండన విడుదల చెయ్యాలని సూచించారు. సోమవారం 80 అర్జీలు రావడం జరిగిందని వాటిలో ఆన్లైన్ లో 77 ఆఫ్ లైన్ లో 3 వచ్చినట్లు తెలియ చేశారు.

–"పి జి ఆర్ ఎస్ లో వొచ్చిన కొన్ని అర్జీలు "..రాజమండ్రీ రూరల్ కాతేరుకి చెందిన పిడుగు ధర్మ లింగం తదితరులు .. వారి గ్రామంలో నూతర ఓ హెచ్ ఆర్ ట్యాంకు నిర్మాణం చేపట్టాలని ఆర్జి అందచేసారు. జిల్లా పంచాయతీ అధికారి, గ్రామీణ నీటి సరఫరా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రాజానగరం మండలం చక్రద్వారబంధం గ్రామానికి చెందిన బోడెం మంగతాయారు వారి అర్జీలో తమ గ్రామంలో నిత్యావసర సరుకుల ప్రజా పంపిణి చేసే చౌక ధరల దుకాణాన్ని బీనామిదారు నిర్వహిస్తున్నట్లు అర్జి అందచేసారు, తగిన విచారణ చేపట్టాలని జిల్లా పౌర సరఫరాల అధికారి కి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రాజమండ్రి రూరల్ పిడిం గొయ్యి గ్రామంలో ప్రవేటు స్కూల్స్ యాజమాన్యం విద్యార్థుల పట్ల ద్వంద్వ వైఖరి, విద్యా ప్రమాణాలు కలిగిఉన్నట్లు మేడిసెట్టి సత్తి పండు, పలువురు తల్లితండ్రులు అర్జీ అందచేసారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, డి ఆర్వో జి నరసింహులు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టి. రాధిక, జిల్లా ఇతర అధికారులు ఉద్యోగులు, అర్జీ దారులు, తదితరులు పాల్గొన్నారు.

కానూరు పీహెచ్సీలో అతిసార వ్యాధిపై అవగాహన ర్యాలీ

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామంలోని కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జూలై 1వ తేదీ సోమవారం అతిసార వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు జులై 1 వ తేదీ నుండి ఆగష్టు 31 వ తేదీ వరకు జరుగు డయేరియాను నిర్మూలించాలి అనే కార్యక్రమం నందు అతిసారా వ్యాధి నుండి పిల్లలను రక్